RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 343 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శుక్రవారం 05, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## కలకత్తా హైకోర్టులో అమర్త్యసేన్‌కు ఊరట



కోల్‌కతా,మే4,(ప్రజా మంటలు): శాంతినికేతన్‌లోని తన పూర్వీకుల ఆస్తి వివాదంలో ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్‌కు ఊరట లభించింది. బీర్భూమ్ జిల్లా కోర్టులో తదుపరి విచారణ జరిగే వరకు ఆ ఆస్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని గురువారం కోల్‌కతా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 6 లోగా వివాదాస్పద స్థలంలోని ఇంటిని ఖాళీ చేయాలని విశ్వ భారతి కేంద్రియ విశ్వవిద్యాలయం అమర్త్యసేన్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ కేసుపై మే 15న విచారిస్తామని బీర్భూమ్ జిల్లా కోర్టు తెలపడంతో అమర్త్యసేన్ హైకోర్టును ఆశ్రయించారు.

## ఢిల్లీలో బిఆర్ఎస్ కార్యాలయం..

# ప్రారంభం...



- మధ్యాహ్నం 1:05 గంటకు రిబ్బన్ కట్ చేసిన కెసిఆర్
- కార్యాలయంలో చండీహోమం, వాస్తుపూజలు నిర్వహణ
- మొదటి అంతస్తు ఛాంబర్‌లో ఆసీనులైన కెసిఆర్
- ప్రారంభోత్సవంలో మంత్రులు కెటిఆర్, వేముల తదితరులు
- ప్రారంభోత్సవానికి మీడియాను దూరం పెట్టిన గులాబీ నేతలు



న్యూఢిల్లీ,మే4,(ప్రజా మంటలు): ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభమైంది. అనుకున్న ముహూర్తానికే అంటే సరిగ్గా మధ్యాహ్నం 1:05 గంటకు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. గురువారం ఉదయం నుంచి పార్టీ కార్యాలయంలో పూజలు కొనసాగాయి.

మిగతా... 2లో



## ఓఆర్ఆర్ టెండర్లపై కెటిఆర్

# మౌనం ఎందుకు..?

- ఔటర్ రింగ్‌రోడ్డుపై కాగ్‌లో ఫిర్యాదు
- ఓఆర్ఆర్ వ్యవహారంలో వేలకోట్ల కుంభకోణం
- కేంద్రం తరహాలో ప్రైవేటీకరణతో కెసిఆర్ సర్కార్
- అవసరమైతే కోర్టుకు వెళతాం: రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే4,(ప్రజా మంటలు): ఔటర్ రింగ్ రోడ్డు వివాదంపై మంత్రి కేటీఆర్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు . ఔటర్ రింగ్ రోడ్డు వివాదంపై ఇప్పటి వరకు సంబంధిత మంత్రి సమాధానం ఇవ్వలేదని విమర్శించారు. సమాధానం ఇవ్వలేకే కేటీఆర్ మొహం చాటేశారని.. అందుకే

మిగతా... 2లో



## మనందరి లక్ష్యం కెసిఆర్‌ను గద్దె దించడమే

- కెసిఆర్‌పై పోటీ చేయడానికి తాను సిద్ధమే
- తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కిన కెసిఆర్
- బిజెపి నేతలతో చేరికపై చర్చించిన పొంగులేటి

ఖమ్మం,మే4,(ప్రజా మంటలు): సీఎం కేసీఆర్‌పై పోటీ చేయడానికి తాను సిద్ధమని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్‌ను చూసి ఇక్కడ ఎవరు భయపడడం లేదని ఆయన తెలిపారు. గురువారం ఖమ్మంలోని పొగులేటి శ్రీనివాస్ రెడ్డి

మిగతా... 2లో

## అల్లర్లతో అట్టుడుకుతున్న

# మణిపూర్

- మణిపూర్‌లో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు
- రంగంలోకి దిగిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్

ఇంఫాల్,మే4,(ప్రజా మంటలు): అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో కనిపిస్తే కాల్చివేతకు ప్రభుత్వం ఆదేశించింది. గిరిజనులు వర్సెస్ గిరిజనేతరుల ఆందోళనలతో రాష్ట్రం అల్లకల్లోలంగా మారింది. రోజురోజుకి అల్లర్లు హింసాత్మకంగా మారడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. కనిపిస్తే కాల్చివేతఉత్తర్వులు జారీ చేసింది. పరిస్థితిని నియంత్రించలేని పరిస్థితులు ఏర్పడితే ఆందోళన కారులపై కాల్పులు జరపొచ్చని ఆదేశించింది. దీంతో దాదాపు 500 మంది ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, అస్సాం రైఫిల్స్ సిబ్బందిని ఇంఫాల్‌లోకి తరలించారు. మణిపూర్‌లో గిరిజనుల నిరసనలు హింసాత్మకంగా మారాయి. గిరిజనేతరులైన మైతీ వర్గానికి ఎస్టీ హోదా కల్పిస్తూ కోర్టు ఇటీవల తీర్పునిచ్చింది. అయితే కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా మణిపూర్‌లోని గిరిజన సంఘాలు నిరసనలకు దిగాయి. నిరసనకారులు

మిగతా... 5లో



## మణిపూర్ రాజధాని

# ఇంఫాల్‌లో హింస

- వాహనాలు, ప్రార్థనా స్థలాలకు నిప్పు
- రంగంలోకి దిగిన భద్రతా బలగాలి
- ఇంటర్నెట్ సేవలు నిలిపివేత
- సిఎం బిరేన్ సింగ్‌తో అమిత్ షా చర్చలు

ఇంఫాల్,మే4,(నమస్తేకూకట్‌పల్లి): మణిపూర్ రాజధాని నగరం ఇంఫాల్‌లో హింస ప్రజ్వరిల్లింది. అనేక వాహనాలను తగులబెట్టారు, ప్రార్థనా స్థలాలకు నిప్పు పెట్టారు. దీంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సైన్యాన్ని పిలిచారు. ముఖ్యంగా చురాచాంద్‌పూర్, ఇంఫాల్ నగరాల్లో హింసాకాండ పెచ్చుమీరింది. ఈ పరిస్థితి గురించి ముఖ్యమంత్రి బిరేన్ సింగ్‌తో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చర్చించారు. మెజారిటీగా ఉన్న మెయిటీలను షెడ్యూల్డు తెగల కేటగిరీలోకి

మిగతా... 2లో



## కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు నిధులు


రైతులను ఆదుకోవడంలో విఫలం

సిఎం కెసిఆర్‌పై మండిపడ్డ బండి

కరీంనగర్,మే4,(ప్రజా మంటలు): కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు నిధులు పంపిస్తోంది సీఎం కేసీఆరే అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. గతంలో జేడీఎస్‌కు మద్దతిస్తామని

మిగతా... 2లో

## ప్రజానాడి






# మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో హింస

మొదటిపేజీ తరువాయి..

తేవాలనే డిమాండ్‌ను ఎస్టీలు వ్యతిరేకిస్తున్నారు. ఈ నిరసనలకు ది ఆల్ ట్రైబల్ స్టూడెంట్స్ యూనియన్ మణిపూర్ నాయకత్వం వహిస్తోంది. అయితే తమకు సంఘీభావం తెలుపుతున్న నిరసనకారులే ఈ హింసాకాండకు పాల్పడుతున్నారనే ఆరోపణలను ఈ సంఘం ఖండించింది. బుధవారం నిర్వహించిన సంఘీభావ ప్రదర్శనలో వేలాది మంది గిరిజనులు పాల్గొన్నారని, ఈ ప్రదర్శన ప్రశాంతంగా ముగిసిందని తెలిపింది. తమ ప్రదర్శన అనంతరం కొందరు వ్యక్తులు చురాచాంద్‌పూర్‌లోని ఆంగ్లో-కుకీ వార్ మెమోరియల్ గేటుకు నిప్పు పెట్టారని, దీంతో హింస ప్రజ్వరిల్లిందని తెలిపింది. ఈ సంఘం ప్రెసిడెంట్ పావోటింతాంగ్ లుఫెంగ్ మాట్లాడుతూ, ఇంఫాల్, తదితర ప్రాంతాల్లో గిరిజనుల ఇళ్లను, ప్రార్థనా స్థలాలను తగులబెట్టారని తెలిపారు. ఇంత జరుగుతున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని మండి పడ్డారు. ఈ హింసాకాండలో చాలా మంది గాయపడినట్లు, ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోందన్నారు. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఉద్రిక్తతలను సడలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గిరిజనులు ప్రశాంతంగా ఉండాలని కోరారు. మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బిరేన్ సింగ్ స్పందిస్తూ, సమాజంలోని రెండు వర్గాల మధ్య అపార్థాలే దీనికి కారణమని చెప్పారు. ఇరు వర్గాలతోనూ సంప్రదింపులు జరిపి, వారి సుదీర్ఘ సమస్యలకు పరిష్కారాన్ని సాధిస్తామని చెప్పారు. గత 24 గంటల్లో జరిగిన విధ్వంసకాండలో విలువైన ప్రాణాలను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇళ్లు, ఆస్తులకు నష్టం జరగడం దురదృష్టకరమని అన్నారు. మెయిటీలకు ఎస్‌టీ హోదాను ఇవ్వాలనే డిమాండ్‌ను వ్యతిరేకిస్తున్నవారు స్పందిస్తూ, మణిపూర్ జనాభాలో మెయిటీలు 53 శాతం మంది ఉన్నారని, వారిని ఎస్టీల్లో చేర్చడం వల్ల తమకు ఉద్యోగావకాశాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాలు తగ్గిపోతాయని వాపోతున్నారు. మెయిటీలు ముఖ్యంగా ఇంఫాల్ లోయలో ఎక్కువగా ఉన్నారు. రాష్ట్ర జనాభాలో గిరిజనులు 40 శాతం మేరకు ఉంటారు. నాగాలు, కుకీలు కూడా గిరిజనులే. కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం మణిపూర్ ముఖ్యమంత్రి బిరేన్ సింగ్‌కు ఫోన్ చేశారు. రాష్ట్రంలో పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదిలావుండగా, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సైన్యం, పారామిలిటరీ దళాలను మోహరించారు. భారత వాయుసేన ప్రత్యేక విమానంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందిని తరలించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. హింసాకాండ నేపథ్యంలో మణిపూర్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో కర్ఫ్యూ విధించింది. రానున్న ఐదు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను నిలిపేసింది. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు సమాచారం, పుకార్లు వ్యాపించకుండా నిరోధించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. శాంతిభద్రతలను కాపాడటం కోసం, ప్రజలు, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. సైన్యం నిర్వహిస్తున్న, ప్రభుత్వ యాజమాన్యంలోని భవనాల్లో దాదాపు 4000 మంది గ్రామస్థులను ఉంచారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు సైన్యం కవాతు నిర్వహిం చింది. అన్ని వర్గాలకు చెందిన దాదాపు 7,500 మంది పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించేం దుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సహాయ కార్యక్రమాల్లో భారత సైన్యం, అస్సాం రైఫిల్స్ సిబ్బంది పాల్గొంటున్నారు.

మయన్మార్, బంగ్లాదేశ్‌ల నుంచి పెద్ద ఎత్తున చట్టవిరుద్ధంగా మణిపూర్ రాష్ట్రంలోకి వలస వస్తున్నారు. వీరివల్ల తమకు సమస్యలు ఎదురవుతున్నాయని మెయిటీలు వాదిస్తున్నారు. తమకు ఎస్టీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వీరికి ఇంఫాల్ లోయలోని రాజకీయ నాయకులు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రముఖ క్రీడాకారిణి మేరీ కోమ్ ఇచ్చిన ట్వీట్‌లో, నా రాష్ట్రం తగులబడుతోంది. దయచేసి సహాయపడండి అని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, పీఎంఓ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, వివిధ మీడియా సంస్థలకు ఈ ట్వీట్‌ను ట్యాగ్ చేశారు. ఆమె ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ, మణిపూర్ దుస్థితిని వివరించారు. అందరికీ రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తన హృదయాంతరాళాల్లోంచి కోరుతున్నానని చెప్పారు. రాష్ట్రంలో పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఎప్పుడైనా ఏమైనా జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారన్నారు.

# నిషేధంపై కాంగ్రెస్ యూటర్న్

- కర్నాటకలో బజరంగ్ దళ్ నిషేధంపై ప్రకంపలు
- తీవ్ర వ్యతిరేకతతో కాంగ్రెస్ యూటర్న్
- నిషేధిస్తామని ప్రకటించలేదన్న మొయిలీ



**బెంగళూరు,మే4,(ప్రజా మంటలు):** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వేళ బజరంగ్‌దళ్ అంశం ప్రకంపనలు సృష్టిస్తుండ టంతో కాంగ్రెస్ పార్టీ యూ టర్న్ తీసుకుంది. బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని తమ మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేసింది. అసలు తాము బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని అనలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీరప్ప మొయిలీ స్పష్టం చేశారు. తాను కర్ణాటకలో న్యాయమంత్రిగా కూడా పనిచేశానని ఆయన గుర్తు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బజరంగ్‌దళ్‌ను బ్యాన్ చేయలేదని తెలిపారు. బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని జరుగుతున్న ప్రచారంపై కర్ణాటక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డీకే శివకుమార్ సవివరంగా మాట్లాడతారని కూడా మొయిలీ చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో బజరంగ్ దళ్ ను నిషేదిస్తామని పేర్కొనడంపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సూటిగా స్పందించేందుకు నిరాకరించారు. ఇప్పటికే తమ పార్టీ నేత డాక్టర్ పరమేశ్వర వివరణ ఇచ్చినట్టు చెప్పారు. డాక్టర్ పరమేశ్వర ఇప్పటికే వివరణ ఇచ్చారు. ఆయన మేనిఫెస్టో ముసాయిదా కమిటీ చైర్మన్. దీనిపై ఆయన మంగళవారంనాడే వివరణ ఇచ్చారు. ఒకసారి మా పార్టీ వ్యక్తులు సమాధానం ఇచ్చిన తర్వాత నా సొంత అభిప్రాయం చెప్పాల్సిన పనిలేదని ఖర్గే అన్నారు. హనుమాన్ భక్తులు బలంగా నిలబడితే ఇప్పటికే అస్థిరమైన కాంగ్రెస్‌ను కూలదోస్తారంటూ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై చేసిన వ్యాఖ్యలపై అడిగినప్పుడు, బొమ్మై చెప్పేది ఆయన చెబుతారని, బొమ్మై ప్రతి ప్రశ్నకు తాము సమాధానం ఇవ్వాల్సిన పని లేదని ఖర్గే అన్నారు. ఆయన ఏదైనా చెబితే అక్కడ తమ కాంగ్రెస్ నేతలు ఉన్నారని, రాష్ట్ర స్థాయిలోనే వారు సమాధానమిస్తారని చెప్పారు.

మరోవైపు ఓటు వేసేటప్పుడు 'జై బజరంగబలి' నినాదం చేయడం ద్వారా కాంగ్రెస్ దుష్ట సంస్కృతిని శిక్షించాలని కర్ణాటక ఓటర్లకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆ పార్టీయే అభివృద్ధి, శాంతిసామరస్యాలకు శత్రువని నిందించారు. కర్ణాటకలోని ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, బెళగావి జిల్లాల్లో మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన నేపథ్యంలో మోదీ ప్రతి బహిరంగసభలోనూ 'జై బజరంగబలి' అంటూ నినదించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు మొత్తం 'విభజించు పాలించు' అనే విధానంపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని, అభివృద్ధిని ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసిస్తున్న సమయంలో ఆ పార్టీ ప్రపంచవ్యాప్తంగా తిరుగుతూ దేశం పరువుతీస్తోందని నిందించారు. భారత సైనిక దళాలను ఆ పార్టీ అవమానిస్తోందన్నారు.

'కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పెట్టుబడిదారులు పారిపోయారు. ఉగ్రవాద బాస్‌లను ఆ పార్టీ కాపాడింది. వారిపై కేసులు ఉపసంహరించు కోవడమే కాదు. వారిని విడుదల కూడా చేసింది. బుజ్జగింపు రాజకీయాలే ఆ పార్టీకి ఏకైక గుర్తింపు. ఎన్నికల్లో దేశ వ్యతిరేక శక్తుల సాయం కూడా తీసుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని అనుమతిస్తారా? అంటూ ప్రచారం చేశారు. మరోవైపు గురువారం రాత్రి 7 గంటలకు ఆలయాలలో హనుమాన్ చాలీసా పఠనం నిర్వహించాలని బజరంగ్‌దళ్ పిలుపునిచ్చింది. కర్ణాటకలో అధికారంలోకి వస్తే బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు ఊపందుకున్నాయి. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ కార్యాలయంపై బజరంగ్‌దళ్ కార్యకర్తలు దాడి చేసి ఫర్నీచర్, అద్దాలు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో వీరప్పమొయిలీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 500 బస్తీ దవాఖానలు

- ప్రజల సేవల కోసం ఆదివారాలు పనిచేసేలా చర్యలు
- వైద్య సేవలు తెలిసేలా ఆస్పత్రుల ముందు బోర్డులు
- కొత్త ఆస్పత్రులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు
- అధికారులతో సమీక్షలో మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,మే4,(ప్రజా మంటలు):** హైదరాబాద్ పరిధిలో 350, ఇతర పట్టణాల్లో 150 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. పట్టణ ప్రజల సుస్తీ పోగొట్టేందుకు గాను, రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 500 బస్తీ



దవాఖానలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.
వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆస్పత్రులు, నిమ్స్ కొత్త బిల్డింగ్, డయాలిసిస్ సేవలు, బస్తీ దవాఖానలు, పల్లె దవాఖానలు, కంటి వెలుగు తదితర అంశాలపై మంత్రి హరీశ్ రావు సంబంధిత అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం 363 బస్తీ దవాఖానలు సేవలు అందిస్తున్నాయన్నారు. మరో 57 బస్తీ దవాఖానలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వాటిని వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. తుది దశలో ఉన్న మిగతా దవాఖానల పనులు వేగవంతం చేయాలన్నారు. జూన్ నెలాఖరు వరకు 500 బస్తీ దవాఖానలు పూర్తి స్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ఆదివారం కూడా సేవలు అందిస్తున్నామని, అందరికీ తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు సేవలు అందించాలని చెప్పారు. నెలాఖరు వరకు 3,206 పల్లె దవాఖానాలు పూర్తి స్థాయిలో పని చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకు అవసరమైన 321 పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పని చేయాలని, ప్లలె దవాఖాన టైమింగ్ తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డాక్టర్ ఫోనో నెంబర్ కూడా ప్రజలకు అందుబాటులో ఉండేలా బోర్డుపై ఏర్పాటు చేయాలన్నారు.

అందిస్తున్న సేవలు, చేస్తున్న పరీక్షలు, వెల్ నెస్ యాక్టివిటీ తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలి అన్నారు. జిల్లా వైద్యాధికారులు పనితీరు పై సమీక్షలు చేయాలని ఆదేశించారు. సీఎం కేసీఆర్ ఆలోచనతో ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం విజ వంతంగా కొనసాగుతున్నదని, 7 పని దినాల్లో 1.31 కోట్ల మందికి కంటి పరీక్షలు పూర్తి చేయడం సంతోషకరమని హరీశ్‌రావు పేర్కొన్నారు. 3006 వార్డుల్లో (87 శాతం), 9556 పంచాయతీల్లో (74.72 శాతం) పూర్తి చేసినట్లు చెప్పారు. 27 శాతం మందికి అద్దాలు అవసరం కాగా, సగటున ఒక్కో బృందం రోజుకు 120 మందికి స్క్రీనింగ్ నిర్వహించినట్లు చెప్పారు. 19.64 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వగా, 15.30 లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరం అని గుర్తించడం జరిగింది. ఇందులో 12 లక్షల మందికి పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్ర సగటు (95 శాతం) కంటే తక్కువగా అద్దాలు పంపిణీ చేసిన జిల్లాల్లో ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ త్వరగా పూర్తి చేయాలి అన్నారు. హైదరాబాదులో పంపిణీ కోసం ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిని హరీశ్‌రావు ఆదేశించారు. ఈ సమీక్షలో ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, ఆర్ అండ్ బీ ఈఎన్సీ గణపతి రెడ్డి, డీఎంఈ రమేష్ రెడ్డి, డీహెచ్ శ్రీనివాస రావు, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, టీఎస్ ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, సీఈ రాజేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయ ప్రారంభోత్సవానికి పిలవాలని రాజ్యాంగంలో ఉందా?

- పార్లమెంట్ శంకుస్థాపనకు రాష్ట్రపతిని పలిచిరా
- జి20 సదస్సులో రాష్ట్ర పరువు తీసిన తమిళసై
- సుప్రీంలో కేసులు వేస్తే తప్ప బిల్లులు ఆమోదించలేదు
- ఎవరు చెబితే ఇలా గవర్నర్ ప్రగతిని అడ్డుకుంటున్నారు
- రాజకీయాలు చేయడం గవర్నర్‌కు తగని పని
- మీడియాతో గవర్నర్ తీరుపై మండిపడ్డ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,మే4,(ప్రజా మంటలు):** సచివాలయం ప్రారంభోత్స వానికి గవర్నర్‌ను పిలవాలని రాజ్యాంగంలో ఉందా అని హరీష్ రావు ప్రశ్నించారు. మీడియా చిట్‌చాట్‌లో ఆయన గవర్నర్ తమిళిసైని ఉద్దేశించి అనేక వ్యాఖ్యాలు చేశారు. గవర్నర్ ఒక డాక్టరై ఉండి, ప్రజలకు వైద్య సదుపాయాలు అందకుండా చేయడం న్యాయమా అని నిలదీశారు. మహిళా గవర్నర్ అయినం దుకు గౌరవం ఉందని.. కానీ ఆమె తెలంగాణ ప్రయోజనా లకు విరుద్ధంగా పని చేస్తున్నారని విమర్శించారు. సచివాలయం ప్రారంభానికి గవర్నర్‌ని పిలవాలని రాజ్యాంగంలో ఉందా అని ప్రశ్నించారు. పార్లమెంటు భవనం శంఖుస్థాపనకు రాష్ట్రపతిని పిలిచారా? వందేభారత్ ట్రైన్ల ప్రారంభానికి రాష్ట్రపతిని పిలుస్తున్నారా? అని ప్రశ్నించారు. మహిళా గవర్నర్ గా ఆమెపై మాకు గౌరవం ఉంది! కానీ ఆమె తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా పని చేస్తున్నారు! ఎమ్మెల్యే పొదెం వీరయ్య వినతిపత్రం ఇచ్చారని భద్రాచలం విలీన గ్రామాల బిల్లును ఆపారు. వైద్యశాఖలోప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సు పెంపు బిల్లును గవర్నర్ ఆపారు. ఆ బిల్లులో అభ్యంతరకరమైన అంశాలు ఏమేం ఉన్నాయి? అనేక రాష్ట్రాల్లో 65 నుంచి 70 ఏండ్లకు పదవీ విరమణ పెంచారు.

నేషనల్ మెడికల్ కౌన్సిల్ గైడ్ లైన్స్ ప్రకారం పదవి విరమణ వయసును పెంచవచ్చు. వేరే రాష్ట్రాల్లో లేని అభ్యంతరం ఇక్కడ గవర్నర్‌కు ఎందుకని హరీష్ ప్రశ్నించారు. ఉమ్మడి జాబితాలో కొన్ని అంశాలు రాష్ట్రం జాబితాలో మరి కొన్ని అంశాలు ఉంటాయి. వాటికనుగుణంగా బిల్లులు ఉన్నాయా లేవా అని చూడటం వరకే గవర్నర్ బాధ్యత! సుప్రీంకోర్టులో ఏమైనా కేసులు ఉంటే గవర్నర్ బిల్లులు ఆపొచ్చు. ఆ బిల్లుల్లో అలాంటివి ఏమైనా ఉన్నాయా? పదవీ విరమణ వయస్సు బిల్లును ఏడు నెలలు ఆపడం ఎంత వరకు కరెక్ట్? బెంగాల్లో 70 యేండ్లు ఉన్నపుడు ఇక్కడ 65కు కూడా గవర్నర్ ఒప్పుకోరా? ఒక డాక్టర్ అయి ఉండి ప్రజలకు వైద్య సదుపాయాలు అందకుండా చేయడం న్యాయమా? రాష్ట్ర ప్రయోజనాలకు గవర్నర్ భంగం కలిగించడం లేదా? సుప్రీంకోర్టులో కేసు వేసేదాకా గవర్నర్ స్పందించలేదు, చివరకు తిరస్కరించి రాష్ట్రపతికి పంపారు. ముఖ్యమైన బిల్లులు ఆపడం ద్వారా గవర్నర్ ప్రజలకు విద్య వైద్యం దూరం చేస్తున్నారు! నా ప్రభుత్వం అంటూనే గవర్నర్ వెన్నుపోటు పొడుస్తున్నారని మండిపడ్డారు. నోటితో నవ్వుతూ నొసటితో గవర్నర్ వెక్కిరిస్తున్నారు!గతంలో 5 ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లుకు ఆమోదం తెలిపిన గవర్నర్.. ఇపుడు అలాంటి బిల్లునే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. మహారాష్ట్ర, కర్నాటకల్లో ప్రైవేట్ యూనివర్సిటీలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. సిద్దిపేటలో వెటర్నరీ కాలేజీ మంజూరు అయ్యింది.. దానికి ప్రొఫెసర్ల కొరత ఉంది.గవర్నర్ ఆ బిల్లును అడ్డుకోవడం ద్వారా రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడం కాదా?

జీ 20 సమావేశాల్లో గవర్నర్ తెలంగాణ ఆత్మ గౌరవం దెబ్బతీసేలా మాట్లాడారు. కేసీఆర్ గురించి ఆమె మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయి! మా ఇంటికి మీ ఇల్లు ఎంత దూరమో, మీ ఇంటికి మా ఇల్లు అంతే దూరం! ఒక్క బటన్ నొక్కి కేసీఆర్ ఎనిమిది మెడికల్ కాలేజీలు ప్రారంభించారు! ఒక్క ఎయిమ్స్ తెచ్చి ప్రధాని డబ్బా కొట్టుకున్నారు. ప్రధాని తన కార్యక్రమాలకు రాష్ట్రపతిని ఎందుకు పిలవడం లేదని అంటున్నమా? పంచాయతీ, స్థానికసంస్థల్లో అవిశ్వాసానికి 4ఏళ్ల కనిష్ట పరిమితినిపెంచితే, గవర్నర్‌కు వచ్చిన ఇబ్బంది ఏమిటన్నారు. గవర్నర్ బీజేపీ కనుసన్నల్లో పని చేస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు! గవర్నర్‌కు రాజకీయాలు ఇష్టముంటే వెళ్లి బీజేపీలో చేరి పోటీ చేయొచ్చు!ఇటీవల మూడు పెండింగ్ బిల్లులకు గవర్నర్ తమిళిసై ఆమోదం తెలుపడంపై మంత్రి హరీష్ రావు స్పందించారు. ఈ సందర్భంగా గవర్నర్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం స్వాతంత్ర్య వ్యవస్థలను రాజకీయంగా వాడుకుంటోందన్నారు. అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను గవర్నర్ 7 నెలలుగా ఆపారని.. దీని వెనుక రాజకీయం ఏంటి అనేది అందరికి తెలుసని అన్నారు. కోర్టులకు వెళ్లి కేసులు వేస్తే తప్ప బిల్లులు పాస్ కానీ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు వేస్తే రెండు ముడు బిల్లులు పాస్ చేశారన్నారు. బీజేపీ ఎన్ని కుట్రలు చేస్తోంది, రాష్ట్ర ప్రగతిని ఎంతగా అడ్డుకుంటుందో గమనించాలని అన్నారు. ఫారెస్ట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే ఆ బిల్లును అడ్డుకుని, రాష్ట్రపతి పరిశీలనకు పంపారు.. ఇది రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడం కాదా అని మంత్రి ప్రశ్నించారు. కామన్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా ఉద్యోగాలు ఇస్తామంటే, 7 నెలలు ఆపి ఇప్పుడు రాష్ట్రపతి పరిశీలనకు పంపారన్నారు. తమ పిల్లలకు చదువులు చెప్పే ప్రొఫెసర్లు వద్దా అని నిలదీశారు. అన్ని యూనివర్సిటీలకు కామన్ రిక్రూట్మెంట్ బోర్డు బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో 1961 నుంచే ఉన్నదని గుర్తుచేశారు. గవర్నర్ తీరు సబబేనా?.. ఎక్కడి నుంచి ఆదేశాలు వస్తే రాష్ట్రాన్ని ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. గవర్నర్ చర్యలను తెలంగాణ సమాజం అసహ్యించుం టుందన్నారు. రాష్ట్ర ప్రగతికి సహకరించడం మాని మోకాళ్లడ్డం పెడుతున్నారని హరీష్ రావు మండిపడ్డారు. సరైన సమయంలో కేంద్రానికి తెలంగాణ సమాజం గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. స్వతంత్ర సంస్థలను పని చేయనీయకుండా చేయడం సమంజసం కాదన్నారు. మూడు బిల్లులను ఆమోదించడం పట్ల గవర్నర్‌కు మంత్రి హరీష్‌రావు ధన్యవాదాలు తెలిపారు.




# ఢిల్లీలో బిఆర్ఎస్ కార్యాలయం.. ప్రారంభం...

మొదటిపేజీ తరువాయి..

అనంతరం మూహూర్త సమయానికి సీఎం కేసీఆర్‌ను పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కేసీఆర్ తొలి సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవ వేళ బీఆర్ఎస్ భవన్‌లో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ సంతోష్ కుమార్ , ఎంపీ వెంకటేశ్ నేత పూజలో పాల్గొన్నారు. భవనం ప్రారంభోత్సవానికి ముందు అక్కడ నిర్వహించిన సుదర్శన పూజ, హోమం, వాస్తు పూజల్లో కేసీఆర్ పాల్గొన్నారు.ఆ తర్వాత భవన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు కేసీఆర్. అనంతరం మ. 1:05 గంటలకు రిబ్బన్ కట్ చేసి భవన్‌లోకి ప్రవేశించారు కేసీఆర్. భవన్‌లో దుర్గామాత అమ్మవారికి కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భవనంలోని మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన తన ఛాంబర్‌కు కేసీఆర్ వెళ్లి కుర్చీలో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీలు కేశవరావు, వెంకటేశ్ నేత, సంతోష్ కుమార్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఢిల్లీ బీఆర్ఎస్ భవన్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గురువారం మధ్యాహ్నం చేరుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఇక భవనంలోని ఓ అంతస్తులో అమ్మవారి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కేటీఆర్ ఫోటోలు దిగారు. పలువురు నాయకులు కేటీఆర్‌తో సెల్ఫీలు తీసుకున్నారు. సీఎం కేసీఆర్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు అప్పటికే దేశ రాజధానికి చేరుకున్నారు. ఢిల్లీ వసంత్ విహార్‌లో బీఆర్ఎస్ ఆఫీసు నిర్మాణానికి 2021, సెప్టెంబర్ 2న సీఎం కేసీఆర్ భూమి పూజ చేశారు. మొత్తం నాలుగు అంతస్థులతో 11 వేల చదరపు అడుగుల స్థలంలో దీనిని నిర్మించారు. లోయర్‌గ్రౌండ్‌లో మీడియా హాల్, సర్వెంట్ క్వార్టర్స్ ఉన్నాయి. ఇక గ్రౌండ్‌ఎ÷-లోర్‌లో క్యాంటీన్, రిసెప్షన్ లాబీ, 4 ప్రధాన కార్యదర్శుల చాంబర్‌లు, మొదటి అంతస్థులో బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ చాంబర్, ఇతర చాంబర్స్, కాన్ఫరెన్స్ హాల్స్, 2వ, 3వ అంతస్థుల్లో మొత్తం 20 గదులు ఉన్నాయి. వీటిలో పార్టీ ప్రెసిడెంట్ సూట్, వర్కింగ్ ప్రెసిడెంట్ సూట్‌పోగా మిగతా 18 ఇతర రూములు అందుబాటులో ఉంటాయి. జీ ప్లస్ త్రీ విధానంలో భవన నిర్మాణం జరిగింది. లోయర్ గ్రౌండ్, గ్రౌండ్, మొదటి, రెండు, మూడు అంతస్తులతో కలిపి మొత్తం 5 అంతస్తులతో భవనాన్ని నిర్మించారు. 2, 3 అంతస్తుల్లో ఢిల్లీలో పార్టీకి సంబంధించిన కార్యక్రమాలకు వచ్చే కార్యకర్తలు, నాయకులు బస చేసేందుకు 18 గదులతో పాటు రెండు ప్రత్యేక సూట్ రూమ్‌లు నిర్మించారు. సూట్ రూమ్‌లో పార్టీ అధ్యక్షుడు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు బస చేసేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు నిధులు

మొదటిపేజీ తరువాయి..

చెప్పి వాళ్లకు కేసీఆర్ హ్యాండిచ్చారని మండి పడ్డారు. తాజాగా కాంగ్రెస్‌తో లోపాయకారిగా వ్యవహారం నడిపిస్తున్నారని అన్నారు. కర్ణాటక ఎన్నికలుంటే మహారాష్ట్రలో తిరిగిన కేసీఆర్.. అక్కడ జరిగిన ఎన్నికల్లో ఒక్క స్థానంలోనూ గెలవలేదని చురకలంటించారు. రాష్ట్రంలో రైతులు అకాల వర్షాలతో నష్టపోయి ఏడుస్తుంటే.. రాజకీయాల కోసం సీఎం కేసీఆర్ ఢిల్లీ పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఇచ్చిన 3వేల కోట్ల రూపాయల ఎస్డీఆర్ఎఫ్ నిధులు రాష్ట్రంలో ఎంతమంది రైతులకు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. 8 ఏళ్లలో నష్టపోయిన ఒక్క రైతును కూడా కేసీఆర్ ప్రభుత్వం ఆదుకోలేదని మండిపడ్డారు. కరీంనగర్ చైతన్యపురి కాలనీలో ఈ-సేవా భవన ప్రహరీని బండి సంజయ్ ప్రారంభించారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటానని..ఎకరాకు పదివేల సాయం ప్రకటిస్తానని కేసీఆర్ ప్రకటించినా..ఇప్పటి వరకు ఒక్క పైసా ఇవ్వలేదని బండి సంజయ్ మండిపడ్డారు. కేసీఆర్ మాటలు తప్ప చేతలు లేవన్నారు. ముందే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఉంటే 30 శాతం పంట కాపాడగలిగేవారని చెప్పారు. మిడ్ మానేరు నిర్వాసితులు 17 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని...వాళ్లకు కేసీఆర్ ఇచ్చిన హామీలను నేరవేర్చడం లేదన్నారు. మిడ్ మానేరు నిర్వాసితుల్లో కేసీఆర్ అత్తగారి ఊరు కూడా ఉందని....వాళ్లంతా పిల్లనిచ్చిన పాపానికి మోసం చేసాడని బాధపడుతున్నారని చురకలంటించారు. మిడ్ మానేరు నిర్వాసితులకు ఇండస్ట్రియల్ కారిడార్ అని చెప్పిన ప్రతిపాదన ఏమైందని ప్రశ్నించారు. మిడ్ మానేరు నిర్వాసితుల న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారం కోసం బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ధాన్యాన్ని కేంద్రమే కొనుగోలు చేస్తుందని రైతులు గుర్తించారని బండి సంజయ్ అన్నారు. రైతులకు గోనేసంచి, సుతిల్ దారం సహా ప్రతి పైసా కేంద్రమే ఇస్తుందని వెల్లడించారు. రైతులకు మేలు జరిగితే బీజేపీకి ఓటేస్తారన్న భయంతో వారిని ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా..వాటిల్లో కనీస వసతులు లేవని మండిపడ్డారు.ఇతర రాష్ట్రాల్లో మద్ధతు ధరకు అదనంగా బోనస్ ఇస్తున్నారని... ఇక్కడెందుకు ఇవ్వరని ప్రశ్నించారు. 1600 కోట్లతో సెక్రటేరియట్ కడితే అదికూడా వాన నీటికి కురుస్తోందని చురకలంటించారు.

# మనందరి లక్ష్యం కెసిఆర్‌ను గద్దె దించడమే

మొదటిపేజీ తరువాయి..

తన నివాసంలో బీజేపీ ముఖ్యనేతలతో సమావేశమ య్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పొంగులేటి.. తెలంగాణ వస్తే మంచి జరుగుతదని కలలు కన్న తెలంగాణ బిడ్డల ఆలోచనల్ని, ఆశయాలను సీఎం కేసీఆర్ తుంగలో తొక్కారని విమర్శించారు. కేసీఆర్ వ్యక్తిగత స్వార్థం కోసం పరిపాలన సాగిస్తున్నాడని ధ్వజమెత్తారు. కేసీఆర్‌ను గద్దెదించేందుకు అందరం ఏకం కావాలన్నారు. బీజేపీ నాయకులతో ప్రధానంగా చర్చించిన అంశం ఒక్కటే.. కేసీఆర్ అవినీతి పాలనను అంతమొందించాడమే లక్ష్యమని పొంగులేటి పేర్కొన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ చేరికల కమిటీ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, రఘునందనరావు మరి కొందరు బీజేపీ నాయకులు పొంగులేటితో భేటీ అయ్యారు. మాజీమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి బీజేపీ చేరికల కమిటీ వెళ్లింది. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కమిటీ సభ్యులతి లంచ్ మీటింగ్ నిర్వహించారు. అంతకుముందు పొంగులేటి నివాసానికి మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు వచ్చారు. ఇప్పటికే పొంగులేటిని బీజేపీ చేరికల కమిటీ పలుమార్లు కలిసింది. పొంగులేటి పార్టీ మార్పుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బీజేపీలో పొంగులేటి చేరడం ఖాయమని ఆయన అనుచరులు స్పష్టం చేస్తున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో పొంగులేటి బీజేపీలో చేరుతారని అంటున్నారు.

కర్ణాటక ఎన్నికల అనంతరం పెద్ద ఎత్తున బహిరంగ సభను ఏర్పాటు చేసి బీజేపీలో చేరుతారని తెలుస్తోంది. పొంగులేటితో పాటు.. మాజీమంత్రి జూపల్లికి కూడా కాషాయ కండువా కప్పేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. పొంగులేటితో బీజేపీ నేతలు కూడా మంతనాలు సాగిస్తుండగా.. ఒక వేళ పొంగులేటి బీజేపీలోకి వెళితే జిల్లాలో మొత్తం సీట్లు తన అనుయాయులకే దక్కే అవకాశం కలుగుతుంది. జిల్లాలో బీజేపీకి బలమైన అభ్యర్థులు లేకపోవడం, సంస్థాగతంగా కొంత బలహీనంగా ఉండడం తదితర కారణాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ అధిష్ఠానం కూడా పొంగులేటిని పార్టీలోకి చేర్చుకుని.. ఉమ్మడిజిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోనూ బలపడేలా వ్యూహాలు రచిస్తోంది. ఇతర చోట్ల కూడా ఆయన కోరిన వారికి టికెట్లు బీజేపీ ఇచ్చే అవకాశం లేకపోలేదు.

# మే 9న నాయిబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం ప్రారంభోత్సవం

### మంత్రి, మేయర్, డిప్యూటీ మేయర్ లకు ఆహ్వానం

### తెలంగాణ నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక నాయకులు

**చిగురుమామిడి మే 04 (ప్రజామంటలు):** నాయిబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహాన్ని కరీంనగర్ లో ఈనెల 9 న ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై భవన్ని ప్రారంభించాగలరని రాష్ట్ర బి.సి. సంక్షేమ మరియు






పౌరసరఫరల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను కలిసి ఆహ్వానం పత్రికను అందించడం జరిగింది. అదేవిధంగా నగర మేయర్ యాదగిరి సునీల్ ని కూడ కలిసి ఆహ్వాన పత్రిక ను అందించడం జరిగింది. డిప్యూటీ మేయర్ టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ని, కార్పొరేటర్ జంగిలి ఐలేందర్ ని కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయిబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు గడ్డం హరికిషన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గర్శకుర్తి శంకర్, శ్రీరాముల రమేష్, గర్శకుర్తి రవీందర్, కర్మిల్ల రాజు, గర్శకుర్తి నర్సయ్య, సమ్మెట లక్ష్మణ్, గర్శకుర్తి విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

### గడప గడపకి తిరిగి మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానం

### మహిళా అధ్యక్షురాలు అందె సుజాత

**చిగురుమామిడి మే 04 (ప్రజామంటలు):** హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం గునుకులపల్లి గ్రామశాఖ అధ్యక్షులు సన్నీళ్ల మల్లేశం మండల మహిళా అధ్యక్షురాలు అందె సుజాత ఆధ్వర్యంలో గ్రామశాఖ సర్వసభ్య




సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సుజాత మాట్లాడుతూ... నేడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి %డ% మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొనే హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కార్యకర్తలకు ఆమె సూచించారు. అలాగే గడప గడప కి తిరిగి మహిళలకు బొట్టు పెట్టి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సన్నీళ్ల మల్లేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొమ్మర మంజుల, గ్రామశాఖ మహిళా అధ్యక్షురాలు కరివేద పద్మ, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కొమ్మర మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అందె పోచయ్య, నాయకులు కన్నం సది, గునుకుల మహేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలి

### సర్పంచ్ పిట్టల లక్ష్మి పిలుపు

**మేడిపల్లి మే 04 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కమ్మరిపేట లో కంటి వెలుగు ను ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలి అని సర్పంచ్ పిట్టల లక్ష్మి



పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రమంతా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తుంది అని గ్రామంలో ప్రతిఒక్కరు వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ వనజ మరియు ప్రదీప్ చందర్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వసంతోత్సవ వేడుకలు

- శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి పంచాహ్నిక
- బ్రహ్మోత్సవాలలో 4వ రోజు వసంతోత్సవము , ఫలరసాభిషేకం





**జగిత్యాల మే4(ప్రజా మంటలు) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ వీధిలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి వారి పంచాహ్నిక బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి .ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంక రించారు. ఆలయ ప్రధాన అర్చకులు నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక నేతృత్వంలో నాల్గవ రోజు గురువారం ఉదయము5-00 సుప్రభాత సేవ కాలము,6-8సేవాకాలం ,8-30 శాత్తుమురయి, తీర్థ ప్రసాద వితరణ,9-12వరకు నిత్య హెూమం పూర్ణాహుతి, 12గం: అన్నదానం, తిరిగి సాయంత్రం 4-30ని: శ్రీ విష్ణు సహస్రనామ పారాయణము5-30ని: , పుణ్యాహ వచనము వసంతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికను వివిధ రకాల ఫల పుష్పాలతో అలంకరిం చారు. ఉత్సవమూర్తులకు పంచామృతాలు ఫలరసాలతో అభిషేకములు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్ప మాలలతో ఉత్సవ మూర్తులను అలంకరించారు . పాంపాటి సులోచన నార్ల రజని తదితరుల క్రతువులు యజ్ఞాచార్యులు గోవర్ధనగిరి నవీన్ కుమారాచార్యులు , దెబ్బట శ్రీమన్నారాయణ చార్యులు, కాండూరి ఆచార్య వర్చీస్, పాంచ జన్య ఆచార్య, సభాపతి సూర్యనారాయణ శర్మ,నంబి రాంగోపాల్ ఆచార్యులు, సత్యనారాయణ ఆచార్యులు, పార్థసారథి ఆచార్యులు, నృసింహాచార్యులు, విష్ణువర్ధనాచార్యులు, చిలుక ముక్కు సృజనాచార్యులు తో పాటు జన్మంచి భరత్ శర్మ,గోవిందుల రాధ కృష్ణ, గోసంగారి అజయ్ శర్మ, గోసంగారి మహాదేవ్ శర్మ, పాలేపు వెంకటేశ్వర శర్మ, ,శుక్ల యజుర్వేదం వేద విద్యార్థులు శ్రీ రంగ వైభవాచారి,శ్రీ విష్ణుచరణఆచార్యులు, తిగుళ్ల విషు శర్మ ,పాలెపు చంద్ర శేఖర శర్మ, బండపెల్లి జగన్ శర్మ,జన్మంచి శంకర్ శర్మ, పాలేపు సాయి శర్మ,రుద్రాంగి అజిత్ శర్మ, రుద్రాంగి బానుమూర్తి శర్మ, కార్యక్రమంలో టీ వి సూర్యం, తౌటు రామచంద్రము, చిలుకమర్రి మురళి మనోహరాచారి, న్యాయవాది రేపల్లె హరికృష్ణ దంపతులతో పాటు న్యాయవాది బాశెట్టి జ్ఞాన ప్రకాష్,డా:రాజ గోపాల్ మహిళల బృందము 150 రకాల ఫలహారాలను స్వామివార్లకు నివేదించారు. 8-30ని: బలిహరణములు, తీర్థ ప్రసాద వితరణ ప్రతినిత్యం ఉదయం సాయంత్రం తులసి, పుష్ప, కుంకుమార్చనలు, గ్రహచార దోషములు, తొలగడానికి గ్రహ జపాదులు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. వైదిక చారి, గీత సత్సంగ్ కార్యదర్శి పాంపాటి రవీందర్ దంపతులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాల వితరణతో పాటు ఆశీర్వచనము చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు నంబి వేణు గోపాల ఆచార్య నిత్య కార్యక్రమ ప్రాశస్త్యం ను వివరించారు.



## మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో

# ఘనంగా ఉచిత ఉపనయన సంస్కారం

**అల్వాల్ మే 4( ప్రజా మంటలు) :** మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో సామూహిక ఉపనయన కార్యక్రమం శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం వేదిక గా దేవుని





ఆల్వాల్ లో వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా 11 మంది బ్రాహ్మణ వటువులకు ఉపనయన సంస్కారము మరియు బ్రహ్మోపదేశ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి బ్రహ్మ శ్రీ కొడకండ్ల రాధాకృష్ణ శర్మ మరియు కూచి వంశీ కృష్ణ శర్మ గార్లు వైదిక నిర్వహణ చేయగా శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ విధ్యాభినవ సుబ్రమణ్యభారతీ స్వామి వారు ముఖ్య అతిధిగా విచ్చేసి బ్రాహ్మణ వటువులను అనుగ్రహించి ఆశీర్వదించారు. కార్యక్రమానికి వేదిక మరియు భోజన వసతి ఆలయ ధర్మకర్త బ్రహ్మ శ్రీ పెద్ది కృష్ణమూర్తి శర్మ మరియు వారి కుటుంబ సభ్యులు సమకూర్చారు. అదేవిధంగా ఆలయ ట్రస్టీ మెంబర్ బ్రహ్మ శ్రీ పెద్ది శ్రీధర శర్మ మాట్లాడుతూ ఇలాంటి ధర్మ కార్యాలను చేయడానికి కావలసిన శక్తి ఇవ్వాలని ఆ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి వారిని కోరుతున్నామని అన్నారు. అలాగే సమితి ఈ సామూహిక ఉపనయన కార్యక్రమాలను ప్రతీసంవత్సరం నిర్వహిస్తామని ఇది పూర్తిగా ఉచితమని సమితి ప్రధాన కార్యదర్శి బ్రహ్మ శ్రీ ఘణపురం రాంప్రసాద్ శర్మ



తెలియజేసారు. అదేవిధంగా సమితి కార్యనిర్వాహక సభ్యులు మరియు మహిళా విభాగం సభ్యుల సకారంతో కార్యక్రమం విజయవంతం అయ్యిందని ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మ శ్రీ సిరిసిల్ల రామ శర్మ తెలియజేసారు.

## శబ్ద కాలుష్య వాహనదారులకు

# జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు

**జగిత్యాల మే 4 (ప్రజా మంటలు) :** జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా పట్టణంలో గత కొన్ని రోజుల నుండి శబ్ద కాలుష్యం చేసుకుంటూ ప్రజలకు తీవ్ర అసౌకర్యానికి కలిగిస్తూ తిరుగుతున్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి జగిత్యాల పట్టణ సిఐ రామచంద్ర రావు ఆధ్వర్యంలో శబ్ద కాలుష్యం మీద స్పెషల్ డ్రైవ్ ట్రాఫిక్ ఎస్ఐ రాం మరియు సిబ్బంది నగరంలో గడచిన నెల రోజులలో సౌండ్ పొల్యూషన్ శబ్ద కాలుష్యం చేసుకుంటూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించుచున్న 35 సౌండ్ పొల్యూషన్ బైకులను స్వాధీన పరుచుకున్నారు.. అట్టి శబ్ద కాలుష్యం వాహనాలకు సైలెన్సర్లను తీపించి, కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను బిగించి, జరిమానా విధించడం జరిగింది, ఇట్టి సందర్భంలో ట్రాఫిక్ రాము ఎస్ఐ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో శబ్ద కాలుష్యం చేసుకుంటూ తిరిగే వాహనాలని సైలెన్సర్లు తీపించడమే కాకుండా వాహన రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు చేయబడుతుందని తెలిపారు.



# అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు

**జగిత్యాల మే 4 (ప్రజా మంటలు) :** జగిత్యాల పట్టణంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు తలపై ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు, మంగళహారతులతో శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక ముత్యాల పోచమ్మ ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. అనంతరం ఆలయంలోని అమ్మవారికి ప్రీతిపాత్రమైన గుడ అన్నమును అమ్మవారికి నివేదించారు. మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయమంతా మారుమోగింది. శోభయాత్ర కొనసాగే వీధులన్నీ పండుగ వాతావరణం సంతరించుకున్నాయి.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ధర్మపురి మే 04 (ప్రజామంటలు):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి అధ్వర్యంలో నేరెళ్ళ, చిన్నాపూర్ లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అద్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి డిసిఎంఎస్ ఛైర్మన్, బుగ్గారం మండల ఎంపీపీ బాధినేని రాజమణి %--% రాజేందర్, జెడ్పీటీసీ బాదినేని రాజేందర్ ప్రారంభించారు. ఈ



సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.... రైతులు 17% తేమ తో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకవచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గ్రేడ్ ఏ క్వింటాలికి 2060/- సాధారణ రకం 2040/- పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎంపిపి ఎడ్ల చిట్టి బాబు, జెడ్పిటిసి బత్తిని అరుణ, ఎంపిటిసి లు రెడ్డవెని సత్యం మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సౌల్ల బీమయ్య, సర్పంచ్ లు పలిగిరి వసుందర-సత్యం, పురంశెట్టి రాజయ్య, స%శీ%ఘ ఉపద్యక్షులు షేర్ల రాజేశం, డైరెక్టర్ లు జాజల లక్ష్మి, మరియు నాయకులు కాసారాజ గౌడ్, అక్కినపెల్లి బాబు కుమార్, దాసరి లచ్చయ్య, దమ్మ నర్సింగం, గుంపుల రమేష్ మరియు బుగ్గారం మండల డిప్యూటీ తహశీల్దార్ పరకుషం శ్రీకాంత్ మరియు ఏఈఓ లు అక్షయి కుమార్, ఫాక్స్ సిఈఓ అయ్యోరి రాజేష్ పాల్గొన్నారు.

### సీఎం కేసిఆర్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌లకు కృతజ్ఞతలు

## తెలియజేసిన కాంట్రాక్ట్ అధ్యాపకులు

**జగిత్యాల మే 04 (ప్రజామంటలు):** తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసినందుకు జూనియర్, డిగ్రీ, తదితర ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసి ఆనందం వ్యక్తం చేస్తూ తమ




ఉద్యోగాలను పర్మినెంటు చేసి తమ కుటుంబాలను ఆదుకున్నందుకు సీఎం కేసిఆర్ కు, కృషి చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నకు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేందర్ రావు, స్వప్న, మాధవి, రాజేశ్వరి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యండి

### ఎమ్మెల్యే సతీష్ కుమార్

**ఎల్కతుర్తి మే 05 (ప్రజామంటలు):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మంత్రి ఐ.టి. పురపాలక శాఖామాత్యులు కల్వకుంట్ల తారక రామారావు హుస్నాబాద్ డిపో గ్రౌండ్లో జరిగే భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్న సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నుండి దాదాపుగా 15,000 వరకు జనాభా హాజరై భారీ బహిరంగ సభను విజయవంతం చేయగలరని హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.



# తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి!

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. నివేదికలు తెప్పించాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరలకే కొంటామని చెప్పారు. రైతులు పడుతున్న కష్టాలను గుర్తించి అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని మంత్రులు ప్రకటించారు. ఒక్క గింజ కూడా వదలకుండా కొనుగోలు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అయినా రైతుల్లో భరోసా దక్కడం లేదు. ఎందుకంటే తొలివిడతలో నష్టపోయిన వారికి ఇప్పటి వరకు ఎక్కడా డబ్బుల పంపిణీ జరిగినట్లు చెప్పడం లేదు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి...నష్టం అంచనా వేసే ప్రయత్నాలు ఇంకా మొదలు కాలేదు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు ఇరు రాష్ట్రాల్లో ముందుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వరి, మక్కజొన్న తదితర పంటలను తేమశాతం కొనుగోలు చేయాలి. ధాన్యం సేకరణలో తడిసిన ధాన్యం సేకరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ విషయంలో అవసరమైతే నిబంధనలు సడలించి తక్షణమే సేకరణ ప్రారంభించాలి. కల్లాల నిండా నీళ్లు. రైతుల కంట కన్నీళ్లు.. అన్నచందంగా తెలుగు రాష్ట్రాల రైతుల పరిస్థితి తయారయ్యింది. అకాల వర్షాలు అన్నదాతలను ఆగం చేశాయి. చేతికందిన పంటలను దారుణంగా దెబ్బతీశాయి. అటు నేలవాలిన పంటలు, ఇటు ధాన్యం కుప్పల్లో వస్తున్న మొలకలు చూసి రైతాంగం ఆందోళన చెందుతున్నది. వీరిని ఆదుకుంటామని కేంద్రం ఒక్క ప్రకటన కూడా చేయలేదు. ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. ధాన్యం కొనుగోళ్లు కూడా వేగవంతం చేయాలని సిఎంలు ఆదేశించారు. కష్టకాలంలో అన్నదాతలకు అండగా నిలిచారు. రైతులు ఏమాత్రం ఆందోళనకు గురికావొద్దని, తడిసిన ధాన్యాన్ని సైతం కొంటామని ప్రకటించారు. తద్వారా తమది రైతు ప్రభుత్వమని మరోసారి చాటి చెప్పారు. అయితే సాయం అందితేనే రైతుల్లో భరోసా దక్కేది. ఇప్పుడు నష్ట పరిహారం అందాలి. పంటలను కొనుగోలు చేయించాలి. మళ్లీ తదుపరి పంటలకు సిద్ధపడాలి. అప్పుడే రైతులకు కంటినిండా కునుకు పట్టేది. కానీ కల్లాల్లో నీళ్లు వారిని కదలనీయడం లేదు. మళ్లీ వర్షాలు పడతాయన్న హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. మండు వేసవిలో కురుస్తున్న అకాల వర్షాలు అన్నదాతలను ఆగం చేశాయి. చేతికి వచ్చిన పంటను రేపోమాపో అమ్ముకుందాం మనుకునే లోపే వడగండ్ల వానలు నిండా ముంచాయి. ఆరుగాలం శ్రమించిన రైతుకు కన్నీరే మిగిలింది. ఈ దుస్థితిలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు కొండంత అండగా నిలిచారు. రైతును ఆదుకునేందుకు ఆపన్నహస్తం అందించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. దీంతో ఆందోళనతో ఉన్న



కర్షకులకు ఒకింత ఊరట కలిగింది. మరోవైపు, కొనుగోళ్ల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇప్పటికే జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద సంఖ్యలో ప్రారంభమయ్యాయి.

ఆరుగాలం పడిన శ్రమ వర్షార్పణ మైందని ఆందోళనలో ఉన్న రైతాంగానికి ముఖ్యమంత్రి తాజా ప్రకటన భారీ ఊరటను కల్పించినా..కార్యాచరణ మాత్రం మొదలు కాలేదు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని మంత్రులు మండిపడుతున్నారు. అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పటికే ఆయా జిల్లాల్లో మంత్రులు, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పర్యటించి రైతులను ఓదార్చారు. వడ్ల గింజలు రాలిపోవడం మూలంగా హార్వెస్టింగ్ చేసే పరిస్థితి కూడా లేకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. తడిసిన ధాన్యం విషయంలో మాత్రం ఎలాంటి సాకులు చెప్పకుండా ధాన్యాన్ని కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సుముఖంగా ఉందని మంత్రి హరీష్ రావు ప్రకటించారు. రైతుపేరిట రాజకీయం చేయడంలో భారతీయ జనతా పార్టీ ఒకడుగు ముందే ఉంటుందని విమర్శలు చేశారు. అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లితే రైతాంగాన్ని ఆదుకోవాల స్ఫూర్తి అందరి సంకల్పం అయినా ఎంత త్వరగా కార్యక్రమం చేపట్టాలన్నది కూడా ముఖ్యమే. చాలా చోట్ల వరికోతకు ముందే చేతికొచ్చిన పంట నేల రాలింది. కొన్ని చోట్ల కోసిన వరి ధాన్యం కుప్పలన్ని వరదలో కొట్టుకుపోవడం, తడిసి ముద్దవ్వడంతో రైతులు లబోదిబోమనే దుస్థితి ఏర్పడింది. మరోవైపు తడిసిన ధాన్యాన్ని తప్పకుండా కొంటామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రకటించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సైతం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినప్పటికీ అధికారులు అంచనాల్లో ఉన్నారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన ధాన్యం కొనుగోలుకు తక్షణ ఏర్పాట్లు చేయాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలకు అండగా నిలవాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అకాల వర్షాలతో 4 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. అన్నదాతలకు అండగా నిలవడంలో సిఎం జగన్ విఫలమయ్యారని విమర్శించారు. వర్షాలపై ముందస్తు సమాచారం, తగు ఏర్పాట్లు ప్రభుత్వం చేయక పోవడంతో రైతులు ఎక్కువగా నష్టపోయారని పేర్కొన్నారు. నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతులకు ఎకరాకు రూ.20 వేలు, మిర్చి, అరటి, మామిడి రైతులకు ఎకరాకు రూ.50 వేలు, పిడుగుపాటుకు మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న, రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. రైతులకు తగినన్ని నాణ్యమైన గోనె సంచులు సరఫరా చేయాలని, తరుగు పేరుతో రైతులను దోచుకోవడం అరికట్టాలన్నారు. ఇదే తరహాలో అన్ని పార్టీల కార్యకర్తలను గ్రామాలకు తరలించి సమాచారం సేకరించాలి. రైతుల వద్దకు వెళ్లి తడిసిన ధాన్యం మార్కెట్ యార్డులకు తీసుకుని వెళ్లి అమ్మించేలా అన్ని పార్టీల నేతలు తమ కార్యకర్తలను ఆదేశించాలి. అప్పుడు మంచి ఫలితాలు వస్తాయి.

# హైదరాబాదులో ఓంకార సంస్మరణ సభ




(శ్రీనర్సన్)

**జగిత్యాల మే 04 (ప్రజామంటలు):** విప్లవ యోధుడు పిడిఎస్‌యూ నాయకుడు జగిత్యాల పట్టణానికి చెందిన జంగిలి చిన్న ఓంకార్ సంస్మరణ సభ మే 13న హైదరాబాదులో జరుగును. ఈ మేరకు సభ విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన అభిమానులు తెలిపారు. కాగా చిన్న ఓంకార్ ప్రాథమిక విద్య జగిత్యాలలో ఆయన తర్వాత పీజీ చదువుకు ఉస్మానియాలో చేరి అక్కడ విద్యార్థి నాయకుడిగా పిడిఎస్‌యూ సంస్థలో పనిచేశారు. నేపథ్యంలో వామపక్ష భావజాలం ఉన్న అనేక ప్రజా పోరాట సంస్థలతో ఆయనకు అనుబంధం ఏర్పడింది. విద్యార్థి దశ అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ లోనే జాగ్రఫీ డిపార్ట్మెంట్లో కాంట్రాక్ట్ ప్రొఫెసర్గా తర్వాత పర్మనెంట్ ఉద్యోగ పని చేశారు. ఆయన వివాహం చేసుకోలేదు. అవివాహితుడుగా ఉన్నారు. అనారోగ్యం కారణంగా జంగిలి ఓంకారి మే 2 తారీఖున హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మరణించిన సంగతి అందరికీ తెలిసిందే. తర్వాత ఆయన అంతక్రియలు మే 3న జగిత్యాలలో జరిగాయి. పలువురు విప్లవవిద్య ఉద్యమాల అభిమానులు ఈ అంత్యక్రియల కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఆద్యంతాల మధ్య

(సంజీవన తరంగం)

మేం, మా తరం
ఎదుగుతున్న క్రమంలో
మొదట ఉద్యమకారుల పాటలతో
అటెనక
విప్లవకారుల మాటలతో
ఉత్ప్రేరకమై, ఉత్తేజితమై
అవే మూల ప్రబోధకాలై
అవే మనో ప్రభావితాలై

అవే చరిత్ర నేర్పిన పాఠాలై
అవే జీవన చైతన్య పథాలై
మాకు సమాజ వీక్షణ ప్రేరకాలుగా
మాలో వ్యక్తిత్వ నిర్మాణ కారకాలుగా

ఇదిగో
ఇల నిలబడి ఉన్నాం...
ఇలా బలపడి ఉన్నాం...
విలక్షణమన్నాజి
అవలక్షణమనుకున్నా
మా జీవన శైలికి
మా జీవిత సరళికి
మూలమైన నేపథ్యం
ఆలవాలమైన స్వగతం
గతి తార్కిక భౌతికవాదం!
జీనా హైతో ఎట్లో చెప్పిన నినాదం!
అంత మాత్రాన
మేం ఉపేక్షించ లేదు
ప్రబంధ కావ్యాల పఠనం
మేం ఆక్షేపించ లేదు
పురాణేతిహాసాల ప్రవచనం

మేం విస్మరించలేదు
ఆధ్యాత్మిక గ్రంథాల పరిమళం
అలాగని

మతం చాటున దూరిన
దుర్గంధాలని ఆఘ్రాణించడం

సంస్కృతి మాటున కూరిన
దుశ్శీలతలను ఆస్వాదించడం
ఆచార సంప్రదాయాల పేరిట
అపభ్రష్టాలను అనుసరించడం

చేత కాలేదు ఆ తోవ పోలేదు!!
కానిజి
వయసు ఒరిగి పడిన జీవన సంధ్యలో
మనసు విరిగి పడిన బతుకు మిథ్యలో

ఒక్క నిజం చెప్పాలనుంది
గొప్ప భ్రాంతి విప్పాలనుంది
చదువుతో, అధ్యయనంతో
తద్వారా తెలివితో

అన్నీ అవగతమవుతాయి
అంతా తేటతెల్లమవుతాయి

మూలాలు తెలుస్తాయి
మూలకాలు తెలుస్తాయి
కీలకాలు తెలుస్తాయి
ఫలితాలు తెలుస్తాయి

అన్నీ అవగతమవుతాయి
అంతా తేటతెల్లమవుతాయి

అసలే
తెలుసుకో వద్దని పెద్దలు నుడివిన
నదీ మూలం ఋషీ మూలాల జాడలు

మతం మడుగున తడబడి
మనిషి జారిన మలిన అడుగులు

బడుగుల ఆకలిపై మిడిసిపడి
విరుచుకు కలబడి పీడిన బల దాడులు

అన్నీ అవగతమవుతాయి
అంతా తేటతెల్లమవుతాయి

ఇవన్నీ
చదవడం, చూడడం వలన
అధ్యయనం అనుభవం వలన

కలుగుతాయి
వెలుగుతాయి

వెరసి
అన్నీ అవగతమవుతాయి
అంతా తేటతెల్లమవుతాయి

అప్పుడు
మన మనో ఫలకం పై
ఒక దృశ్యం గోచరిస్తుంది!

అదే నీ మార్గం!
అది నీ గమ్యం!

అప్పుడు
అంతరంగం రణ క్షేత్రమై
అంతపురాన పోరు సాక్షమై
మెదడు పొదల్లో ఘర్షణ
మనసంతా నిండు సంఘర్షణ

ఇక
అమాంతం మాయం విశ్రాంతం
ఆసాంతం జీవిత పర్యంతం అశాంతం

(ఇదే అంతం కాదు)



– కాసారపు సంజీవ్ గౌడ్, జగిత్యాల

# ప్రపంచ వ్యాప్తంగా బియ్యం కొరత!

చైనా, పాకిస్థాన్ వంటి వరి ధాన్యం పండించే దేశాల్లో కరవు, వాతావరణ ప్రతికూలత కారణంగా ధాన్యం ఉత్పత్తి పడిపోయింది. అమెరికా, యూరప్‌లలో ఉత్పత్తి కూడా తగ్గింది. ఉక్రెయిన్ యుద్ధం కూడా బియ్యం ఉత్పత్తి తగ్గటానికి ఒక కారణం. చైనాతో పాటు ఫ్రాన్స్, జర్మనీ, రష్యాలో గత 20 ఏళ్ళలో ఎప్పుడూ లేనంత కరవు ఏర్పడింది. ప్రపంచంలో బియ్యం ఎక్కువగా ఎగుమతి చేసే భారత దేశంలో వరిసాగు తగ్గుతూ వస్తున్నది. 2021లో 267.05 హెక్టార్లలో వరి సేద్యం కాగా, 2022లో 231.59 లక్షల హెక్టార్లలో మాత్రమే సేద్యం జరిగింది. 35.46 లక్షల హెక్టార్లు సాగు తగ్గుదలగా ఉంది. ఇందుకు కారణం ప్రధాని మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని నష్టంగా మార్చి రైతుల భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు జరపడమే. నల్ల సముద్రం ప్రాంతంలో వివాదం కారణంగా ఇప్పటికే ప్రపంచంలోని అనేక దేశాలు ఆకలి సంక్షోభంలో ఉన్నాయి.

ప్రపంచ దేశాల్లో సామ్రాజ్యవాదులు సృష్టించిన సరళీకరణ, ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వలన సంపద కేంద్రీకరణ పెరిగి ధనిక, పేద వ్యత్యాసాలు తీవ్ర రూపం దాల్చింది. వెనుకబడిన దేశాల్లోని పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసం ఆహార పంటలను నియంత్రించడం వలన ఆహార ధాన్యాల కొరత ఏర్పడి, ప్రపంచ మార్కెట్‌లో వాటి ధరలు పెరగడం వలన పేదలు ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో ఆహారం కోసం ప్రజలు అత్యధికంగా ఉపయోగించేది బియ్యం. వ్యవసాయం కార్పొరేట్ల సంస్థల పరం కావడం వలన ఆహార ధాన్యం ఉత్పత్తులు తగ్గి బియ్యం కొరత ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్నది. ఈ సంవత్సరం బియ్యం కొరత తీవ్ర రూపం దాల్చనుందని అనేక సంస్థలు తెలియజేస్తున్నాయి.

గడచిన 20 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం ప్రపంచ మార్కెట్‌లో బియ్యం తగ్గుదల ఏర్పడుతుందని ఫిచ్ సొల్యూషన్స్ సంస్థ పేర్కొంది. 2003- 04 సంవత్సరంలో 18.6 మిలియన్ టన్నుల బియ్యం కొరత ఏర్పడగా, 2022 -23లో 8.6 మిలియన్ టన్నుల లోటు నమోదు కానున్నది. బియ్యం కొరత వలన డిమాండ్ పెరిగి ధర ఆకాశాన్ని అంటుతుంది. ఫలితంగా ఆసియా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రకారం 2022 ఫిబ్రవరి నాటికి సంవత్సరానికి ఆహార పంటల ధరలు 20% పెరిగాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికానున్నారు. ప్రపంచ మొత్తం మీద చూస్తే 90% బియ్యాన్ని ఈ ప్రాంతం ప్రజలే వినియోగిస్తున్నారు. ప్రస్తుతం పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా బియ్యం ధరలు పెరిగాయని ఫిచ్ సొల్యూసన్‌కి చెందిన ఛార్లెస్ హార్ట్ అనే కమోడిటీ ఎక్స్‌ఫర్ట్ చెప్పారు. ఇవే ధరలు వచ్చే సంవత్సరం కూడా కొనసాగుతాయని ఈ సంస్థ రూపొందించిన కంట్రీ రిస్క్ అండ్ ఇండస్ట్రీ రీసెర్చ్ రిపోర్టు హెచ్చరిక చేసింది.

చైనా, పాకిస్థాన్ వంటి వరి ధాన్యం పండించే దేశాల్లో కరవు, వాతావరణ ప్రతికూలత కారణంగా ధాన్యం ఉత్పత్తి పడిపోయింది. అమెరికా, యూరప్‌లలో ఉత్పత్తి కూడా తగ్గింది. ఉక్రెయిన్ యుద్ధం కూడా బియ్యం ఉత్పత్తి తగ్గటానికి ఒక కారణం. చైనాతో పాటు ఫ్రాన్స్, జర్మనీ, రష్యాలో గత 20 ఏళ్ళలో ఎప్పుడూ లేనంత కరవు ఏర్పడింది. ప్రపంచంలో బియ్యం ఎక్కువగా ఎగుమతి చేసే భారత దేశంలో వరిసాగు తగ్గుతూ వస్తున్నది. 2021లో 267.05 హెక్టార్లలో వరి సేద్యం కాగా, 2022లో 231.59 లక్షల హెక్టార్లలో మాత్రమే సేద్యం జరిగింది. 35.46 లక్షల హెక్టార్లు సాగు తగ్గుదలగా ఉంది. ఇందుకు కారణం ప్రధాని మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని నష్టంగా మార్చి రైతుల భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు జరపడమే. నల్ల సముద్రం ప్రాంతంలో వివాదం కారణంగా ఇప్పటికే ప్రపంచంలోని అనేక దేశాలు ఆకలి సంక్షోభంలో ఉన్నాయి. ప్రపంచంలో ఆకలి కేకలపై ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచ ఆహార ప్రోగ్రామ్ (డబ్ల్యుఎఫ్‌పి) 2022 నివేదిక విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 8.28 కోట్ల మంది ప్రజలు ఆకలితో నిద్రపోతున్నారు. 45 దేశాల్లో 50 లక్షల మంది కరవుతో కొట్టుమిట్టాడుతున్నారు. ఆహార కొరత ఎదుర్కొంటున్న జనాభా గత మూడు సంవత్సరాలతో పోలిస్తే 50 పెరిగి 34 కోట్ల 50 లక్షలకు పెరిగింది. మిడిల్ ఈస్ట్- నార్త్ ఆఫ్రికా దేశాల్లో ఆహార భద్రత తీవ్ర సమస్యగా మారింది.

**నోట్: సాంకేతిక కారణాల వల్ల ఈ రోజు నేటి కథ ప్రచురించడం లేదు...**

# అంతఃకారణ లేని బోధనలు... ఆత్మశుద్ధిలేని కర్మలు వృథా

## బుద్ధ జయంతి సందర్భంగా..

గౌతమ బుద్ధుడు లేదా సిద్ధార్థుడు ప్రపంచంలో గొప్ప ఆధ్యాత్మిక వేత్త, నేపాల్ కి చెందిన గౌతమ బుద్ధుడు ప్రారంభించిన బౌద్ధ మతం (బుద్ధిజం) ప్రపంచంలోని పలు ప్రాంతాలకు పాకింది.. అలాగే అనేకమందికి స్ఫూర్తినిచ్చింది. గౌతమ బుద్ధుడు ఆత్మ జ్ఞానాన్ని ప్రబోధించాడు. మహా బుద్ధుడిగా కీర్తింపబడే బుద్ధుని జనన మరణాల కాలం స్పష్టంగా తెలియ రావడం లేదు. 20వ శతాబ్దపు చారిత్ర కారులు క్రీ.పూ 563 నుండి 483 మధ్యలో జననం అని, 410 నుండి 400 మధ్యలో మరణం ఉండవచ్చు అని భావిస్తున్నారు. సిద్ధార్థుడు కపిలవస్తు దేశానికి చెందిన లుంబిని పట్టణంలో జన్మించాడు. భౌగోళికంగా ఈ ప్రాంతం ప్రస్తుత నేపాల్ దేశంలో ఉంది. కానీ చారిత్రకంగా ఈ ప్రాంతం ప్రాచీన భారతదేశం లోకి వస్తుంది. గౌతమ అనునది సిద్ధార్దుని ఇంటి పేరు కాదు. సిద్ధార్దుని పెంచిన తల్లి గౌతమి. అందుకు గాను ఆయనకు ఆ పేరు వచ్చింది. తండ్రి శుద్ధోధనుడు, తల్లి మహామాయ (మాయాదేవి, కోళియన్ దేశపు రాకుమారి), సిద్దార్థుడు గర్భమందున్నప్పుడు,



మాయాదేవి, ఒక ఆరు దంతముల ఏనుగు తన గర్భములోకి కుడి వైపు నుండి ప్రవేశించినట్లుగా ఒక స్వప్నమందు దర్శించింది. అది జరిగిన పది చంద్ర మాసముల తర్వాత సిద్ధార్థుడు జన్మించాడు. శాక్య వంశాచారము ప్రకారం, గర్భావతిగానున్న మాయాదేవి, ప్రసవానికి తన తండ్రిగారింటికి బయలు దేరింది. కానీ మార్గ మధ్యంలో, లుంబిని అనే ప్రాంతంలో ఒక సాలవృక్షం క్రింద ఒక మగ బిడ్డను ప్రసవించింది.

అనేక ఆధారాలను బట్టి, ప్రసవ సమయంలోగాని లేదా మగబిడ్డ జన్మించిన కొద్ది రోజుల తర్వాత గానీ మాయాదేవి మరణించినదని తెలుస్తుంది. అలా పుట్టిన బిడ్డకు సిద్ధార్థుడు అని నామకరణం చేశారు. "సిద్ధార్థుడు" అంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించేవాడని అర్థం. సిద్ధార్థుడు జన్మించిన ఐదవ దినము నాడు, నామకరణం చేసి, ఆయన భవిష్యత్తుని చెప్పమని, ఎనిమిది మంది జ్యోతిష్కులని శుద్ధోధనుడు ఆహ్వానించాడు. వారిలో కౌండిన్యుడనే పండితుడు... సిద్ధార్థుడు భవిష్యత్తులో, బుద్ధుడవుతాడని జోస్యం చెప్పాడు. సిద్ధార్థుడు బాల్యం నుంచి రాకుమారుడిగా విలాస వంతమైన జీవితం గడిపాడు. శుద్ధోధనుడు, సిద్ధార్జుని గొప్ప చక్రవర్తిని చేయాలనే ధ్యేయంతో అతడికి ఎలాంటి తాత్విక విషయాలు గాని, సామాన్య ప్రజల కష్టసుఖాలు గాని తెలియకుండా పెంచాడు. సిద్ధార్థుడు తన పినతల్లి అయిన మహా ప్రజాపతి పెంపకంలో పెరిగాడు. సిద్ధార్జునకు 16 ఏండ్ల ప్రాయము వచ్చేసరికి" వివాహ మయ్యింది. వీరికి రాహులుడనే కుమారుడు. పుట్టాడు. ఈ విధంగా సిద్ధార్థుడు 29 ఏళ్ల వరకు రాజ భోగాలను అనుభవించాడు. మహారాజు, కుమారునకు రాజభోగాల నన్నింటినీ సమకూర్చినప్పటికీ, సిద్ధార్థుడు ప్రాపంచిక సుఖాలను


అనుభవించడం, జీవిత పరమ లక్ష్యం కాదని భావిస్తూ ఉండేవాడు. ఆయనకు గౌతముడు, మాయాదేవీ సుతుడు, మునీంద్రుడు, శాక్యముని, శాక్యసింహుడు, శౌర్చోదని, సర్వార్థ సిద్ధుడు, అని ఇతర నామాలు గలవు. బహిక ప్రపంచపు కష్టసుఖాలు తెలియకూడదని, శు ద్ధో ధనుడు ఎంత ప్రయత్నించినా, తన 29వ ఏట, ఒక రోజు, ఒక ముసలి వ్యక్తిని, ఒక రోగ పిడితుడ్ని, ఒక కుళ్ళిపోతున్న శవాన్ని, ఒక సన్యాసిని చూశాడు. అప్పుడు తన రథసారథి ఛన్న (చెన్నుడు) ద్వారా, ప్రతి మానవుడూ ముసలితనం నుంచి తప్పించు కోలేడని తెలుసుకుని, తీవ్రంగా కలత చెంది, ముసలితనాన్నీ, రోగాన్నీ, మరణాన్ని జయించాలనే సంకల్పంతో సన్యాస జీవితం గడప నిశ్చయించాడు. సిద్ధార్థుడు పరివ్రాజక జీవితం గడపడానికి, తన రథసారధి ఛన్న సహాయంతో, ఒకనాడు రాజభవనం నుంచి కంతక అనే గుర్రంపై తప్పించుకున్నాడు. ఈ విధంగా ఒక బోధిసత్వుని నిష్క్రమణ ఆయన భటులకు తెలియకుండా ఉండడానికి, గుర్రపు డెక్కల చప్పుడు దేవతలచే అపబడిందని చెప్తారు. దీనినే ఒక గొప్ప నిష్క్రమణ (మహాభినిష్క్రమణ) అంటారు. సిద్ధార్థుడు తన సన్యాసి జీవితాన్ని రాజగృహ (మగధ సామ్రాజ్యంలో ఒక పట్టణం) లో భిక్షాటన ద్వారా ప్రారంభించాడు. కానీ బింబిసార మహారాజ సేవకులు, సిద్ధార్దుని గుర్తించడంతో, బింబిసారుడు, సిద్ధార్దుని అన్వేషణకు కారణం తెలుసుకుని, ఆయనకు తన సింహాసనాన్ని (మహారాజు పదవిని) బహుకరించాడు. కాని ఆయన ఆ బహుమానాన్ని తిరస్కరిస్తూ, తన జ్ఞాన సముపార్జన పూర్తయ్యాక మొదట మగధ సామ్రాజ్యం కు వస్తానని మాటిచ్చాడు. తర్వాత సిద్ధార్థుడు, రాజగృహను విడిచిపెట్టి, ఇద్దరు సన్యాసుల వద్ద శిష్యరికం చేశాడు. ఆలరకలమ అనే సన్యాసి, తన బోధనలలో సిద్ధార్దుని ప్రావీణ్యున్ని చేసి, తన వారసుడిగా ఉండమని కోరాడు. కాని ఆ బోధనలవల్ల సిద్ధార్థుని జ్ఞానతృష్ణ తీరక పోవడంతో నిరాకరించాడు. తర్వాత సిద్ధార్థుడు ఉదకరామపుత్త అనే యోగి శిష్యరికంలో యోగశాస్త్రాన్ని క్షుణ్ణంగా అభ్యసించాడు. కాని ఇది కూడా సిద్ధార్దుని జ్ఞానతృష్ణని తీర్చక పోవడంతో, వారసత్వం పుచ్చుకోమన్న ఆ యోగి కోరికను కూడా నిరాకరించాడు.

తర్వాత సిద్ధార్థుడు, కౌండిన్యుడనే యోగి వద్ద మరో ఐదుగురు వ్యక్తులతో కలిసి శిష్యరికం చేశాడు. ఆ శిష్యబృందమంతా, జ్ఞాన సముపార్జన కొరకు, బాహ్య శరీర అవసరాలను (ఆహారంతో సహా) పూర్తిగా త్యజించి సాధన చేసే వారు. ఈ విధంగా సిద్ధార్థుడు. రోజుకు ఒక పత్రాన్ని గాని, ఒక గింజను గాని ఆహారంగా తీసుకుంటూ తన శరీరాన్ని పూర్తిగా క్షీణింప చేసుకున్నాడు. చివరికి ఒకనాడు, సిద్ధార్థుడు, నదిలో స్నానమాచరిస్తుండగా పడిపోయాడు. అప్పుడు సిద్ధార్థుడు తను ఎంచుకున్న మార్గం సరియైనది కాదని తెలుసుకున్నాడు. సిద్ధార్థుడు ధ్యానం, అనావనసతి (ఉశ్చ్వాస, నిశ్వాసలు) ద్వారా మధ్యమ మార్గాన్ని కనిపెట్టాడు. (బహిక సుఖాలను, కోరికలను తృజించడం). ఈ సమయంలో సుజాత అనే పల్లె పడుచు తెచ్చే కొద్ది అన్నాన్ని, పాలను ఆహారంగా తీసుకునేవాడు. తర్వాత సిద్ధార్థుడు, బుద్ధ గయలో ఒక బోధి వృక్షం నీడలో పరమ సత్యం తెలుసుకొనుటకు భగవత్ ధ్యానం చేశాడు. కాని కౌండిన్యుడు, అతని ఇతర శిష్యులు, సిద్ధార్థుడు జ్ఞాన సముపార్జన సాధనను విరమించినట్లుగా, క్రమశిక్షణా రహితుడుగా భావించారు. చివరకు, తన 35వ ఏట, 49 రోజుల ధ్యానం తర్వాత, సిద్ధార్జునకు జ్ఞానోదయమయ్యింది. అప్పటి నుండి గౌతమ సిద్ధార్థుడు, గౌతమ బుద్ధునిగా మారాడు. బౌద్ధ మతంలో ఇతనిని శాక్యముని బుద్ధుడని భావిస్తారు. జ్ఞానోదయమయ్యాక గౌతమ బుద్ధుడు, మానవుని అజ్ఞానానికి, కష్టాలకు కారణాలను, వాటి నుండి విముక్తి పొందడానికి మార్గాలను తెలుసుకో గలిగాడు. వీటిని పరమ సత్యాలుగా విభజించాడు. దీనినే బౌద్ధ మతంలో నిర్వాణమంటారు. గౌతమ బుద్ధుడు, ప్రతి బుద్ధునకు ఉండవలసిన 9 లక్షణాలను ప్రతిపాదించాడు.

జ్ఞానోదయమయ్యాక, గౌతమ బుద్ధుడు, తపుస్సా, భల్లక అనే ఇద్దరు వర్తకులను తన ప్రథమ శిష్యులుగా చేసుకున్నాడు. వారికి బుద్ధుడు తన తల నుండి కొన్ని వెంట్రుకలను ఇచ్చాడనీ, వాటిని ఇప్పటికీ రంగూన్ లో ఉన్న ష్వే డాగన్ ఆలయంలో భద్రపరిచారనీ ప్రజలు నమ్ముతున్నారు. తర్వాత బుద్ధుడు వారణాసిలో ఒక లేళ్ళ ఉద్యానవనంలో, కౌండిన్యుని దగ్గర, తనతో పాటూ శిష్యరికం చేసిన మిగతా ఐదుగురు సన్యాసులకు, తను తెలుసుకున్న పరమ సత్యంపై మొదటి ఉపన్యాసం ఇచ్చాడు. వీరంతా బుద్ధునితో కలిసి మొదటి బౌద్ధ భిక్షువులు సంఘాన్ని ఏర్పరిచారు. ఈ విధంగా "బుద్ధం, ధర్మం, సంఘం' అనే మూడు సూత్రాలతో కూడిన మొదటి బౌద్ధ మత సంఘం ఏర్పడింది. తర్వాత యాసుడు, అతని 54 మంది మిత్రుల చేరికతో బౌద్ధ మత సంఘంలోని వ్యక్తుల సంఖ్య 60 ని దాటింది. తర్వాత ముగ్గురు కశ్యప సోదరులు, వారి 200, 300, 500 మంది శిష్యుల చేరికతో బౌద్ధ మత సంఘ పరిమాణం 1000 ని దాటింది. వీరంతా బుద్ధుని బోధనలను, సామాన్య ప్రజలకు బోధించడానికి ప్రపంచమంతా పర్యటించారు. బౌద్ధ మతంలో అన్ని జాతులు తెగలకు చెందిన ప్రజలు మారడానికి వీలుండడం, కుల, వర్గ విభజనలేకపోవడంతో బౌద్ధ మత సంఘంలోకి వేల కొద్దీ ప్రజలు రావడం మొదలు పెట్టారు. దీని వల్ల గౌతమ బుద్ధుడు ఇతర మతస్తుల నుండి బెదిరింపులు, హత్యా యత్నాలు ఎదుర్కొన్నాడు. శుద్ధో దోధనుడు బౌద్ధ సంఘంలో చేరి శాతపన్నునిగా మారాడు. ఈ సమయంలో చాలా మంది రాజకుటుంబీకులు బౌద్ధ సంఘంలో చేరారు. బుద్ధుని సోదరులైన ఆనందుడు, అనిరుద్ధుడు, నందుడు మొదలగు వారంతా బౌద్ధ సంఘములో చేరిసన్యాసులుగా మారారు. సిద్ధార్ధుని కుమారుడైన రాహులుడు కూడా బౌద్ధ మత సంఘములో చేరాడు. బుద్ధుని శిష్యులలో సరిపుత్త, మహా మొగ్గలన, మహా కశ్యప్, ఆనంద, అనిరుద్ధ మొదలగు ఐదుమంది ముఖ్యులు. వీరితో పాటూ ఉపాలి, సుభోతి, రాహుల, మహా కన, పున్న అనే ఐదుగురు సంగీత విద్వాంసులు ఉండేవారు.. బుద్ధుడు మొదట స్త్రీలను సన్యాసినిలుగా తీసుకోవడానికి నిరాకరించాడు. ఆనందుని మధ్యవర్తిత్వంతో, స్త్రీలకు కూడా జ్ఞాన సముపార్జనకు సమాన శక్తి ఉందని బుద్ధుడు గ్రహించి, వారికి కూడా బౌద్ధ సంఘంలో స్థానం కల్పించాడు.

కానీ బుద్ధుడు, బౌద్ధ సంఘానికున్న నియమాలతో పాటు, వినయమనే కొత్త నియమాన్ని, స్త్రీలకు ప్రత్యేకంగా జతపర్చాడు. తర్వాత సిద్ధార్దుని భార్య యశోధర కూడా బౌద్ధ సన్యాసినిగా మారింది. మహా పరనిభాన సూక్తం ప్రకారం, గౌతమ బుద్ధుడు, తన 80వ ఏట తాను కొద్ది రోజులలో మహా నిర్యాణమొందుతానని ప్రకటించాడు. తర్వాత, బుద్ధుడు కుంద అనే కుమ్మరి సమర్పించిన ఆహారాన్ని భుజించాడు. అదితిన్న తర్వాత బుద్ధుడు చాలా అస్వస్థతకు గురయ్యాడు. అప్పుడు బుద్ధుడు తన ముఖ్య అనుచరుడయిన ఆనందుని పిలిచి, తన అస్వస్థతకు కారణం, కుంద ఇచ్చిన ఆహారం కాదని, తనకు ఆఖరి భోజనాన్ని సమర్పించిన కుంద చాలా గొప్పవాడని చెప్పి, కుందని ఒప్పించమని పంపాడు. కానీ మహాయాన విమల కీర్తి సూక్తం ప్రకారం, గౌతమ బుద్ధుడు, సంసార సాగరంలో కొట్టు మిట్టాడుతున్న ప్రజలకు నిర్యాణం గురించి తెలియజేయడానికి, కావాలనే నిర్మాణమొందాడని ఒక వాదన ఉంది. తర్వాత బుద్ధుడు తన శిష్యులైన బౌద్ధ భిక్షువులనందరిని పిలిచి వారికి ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోమని అడిగాడు.

కానీ ఎవ్వరు, ఏ సందేహాలను వెలిబుచ్చలేదు. అప్పుడు బుద్ధుడు మహా నిర్యాణమొందాడు. బుద్ధుని ఆఖరి మాటలు, 'All composite things Pass away. Strive for your own liberation with diligence". బుద్ధుని శరీరానికి అంత్య క్రియలు జరిపిన తర్వాత అతని అస్థికలు వివిధ బౌద్ధ స్థూపాలలో భద్రపరిచారు. వీటిలో కొన్ని ఇప్పటికీ భద్రంగా ఉన్నాయి.



–ఆర్కె సంగనభట్ల
9440595494



## అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్

మొదటి పేజీ తరువాయి..

ప్రార్థనా స్థలాలు, వాహనాలను తగలబెట్టారు. ఇంపాల్, చురాచంద్‌పూర్, కంగ్‌పోక్కి ప్రాంతాల్లో హింస చెలరేగింది. దీంతో ఎనిమిది జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. గిరిజన గ్రూపుల ఆందోళనలతో మణిపూర్ రాష్ట్రంలోని 8 జిల్లాలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఇంకా కొన్నిచోట్ల ఘర్షణలు జరుగుతున్నాయి. వీటిని అదుపు చేయడానికి ఆర్మీ , అసోం రైఫిల్స్ అధికారులు రంగంలోకి దిగారు. ఎక్కడికక్కడ ఎలాగ్ పహారా కాస్తున్నారు. ఇప్పటివరకు సమస్యాత్మక ప్రాంతాల్లోని 7,500 మంది ప్రజల్ని సురక్షిత ప్రదేశాలకు తరలించారు. రాజధాని ఇంఫాల్, చుర్‌చంద్‌పూర్, కాంగ్‌పోక్పి సహా పలు జిల్లాల్లో ఉద్రిక్తతల తారాస్థాయికి చేరుకోవడంతో మణిపుర్ ప్రభుత్వం 144 సెక్షన్ విధించింది. ఐదు రోజుల పాటు మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. మణిపూర్ జనాభాలో మైతీ సామాజిక వర్గం 53 శాతం ఉంటుంది. ముఖ్యంగా ఇంఫాల్ లోయలో వీరి ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. వీరిని షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు కోర్టు కూడా అంగీకరించింది. దీంతో మైతీ వర్గానికి గిరిజన హోదా ఇవ్వడంపై స్థానిక గిరిజనులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. బెంగాలి మాట్లాడే మైతీ తెగ ప్రజలు బ్రాహ్మణ వర్గం వారు. ప్రధానంగా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. స్థానికంగా ఎస్టీ హోదా అనుభవిస్తున్న గిరిజనులు ఆచార వ్యవహారాల్లో ఎక్కువగా క్రైస్తవ మతం ఆచరిస్తుంటారు.మైతీలకు ఎస్టీ హోదా ఇవ్వటంపై మొదటి నుంచి గిరిజన తెగలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. మయన్మార్, బంగ్లాదేశ్ నుంచి పెద్ద ఎత్తున చట్టవిరుద్ధంగా అక్కడి ప్రజలు మణిపూర్ రాష్ట్రంలోకి వలస వస్తున్నారు. వీరివల్ల తమకు సమస్యలు ఎదురవుతున్నాయని మైతీలు వాదిస్తున్నారు. తమకు ఎస్టీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వీరికి ఇంఫాల్ లోయలోని రాజకీయ నాయకులు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తున్నారు.

## కాశ్మీర్‌లో కూలిన ఆర్మీ హెలికాప్టర్

### గాయాలతో బయటపడ్డ పైలెట్లు

**శ్రీనగర్,మే4,(ప్రజా మంటలు):** జమ్మూకశ్మీర్ లోని కిశ్త్‌వాఢ్ సమీపంలో ఓ ఆర్మీ హెలికాప్టర్ గురువారం కుప్పకూలింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ముగ్గురు అధికారులు ఉన్నట్లు సమాచారం. మార్వా ప్రాంతంలోని నదిలో హెలికాప్టర్ శకలాలు గుర్తించారు. ఈ ప్రమాదంలో పైలట్లకు గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. ఆర్మీ ఏఎల్‌హెచ్ ధ్రువ్ హెలికాప్టర్ జమ్మూకశ్మీర్‌లోని శక్తివాఢ్ సమీపంలో కుప్పకూలింది. ప్రమాద సమయంలో చాపర్‌లో ముగ్గురు ఉన్నారు. వారు గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు' అని ఆర్మీ అధికారులు



వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

కిష్టావర్ జిల్లాలోని మర్వా తహసీల్ పరిధి మచ్చన గ్రామంలో ఆర్మీ హెలికాప్టర్ ఒక్కసారిగా కూలిపోయింది..విమానంలో ఉన్న ముగ్గురు పైలట్లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన పైలట్లను ఆసుపత్రికి తరలించారు.ఆర్మీ ఏఎల్‌హెచ్ ధ్రువ్ హెలికాప్టర్ కూలిందని ఆర్మీ వర్గాలు ధ్రువీకరించాయి. గురువారం నాడు ఆర్మీ హెలికాప్టర్ కూలిన ప్రదేశంలో ఇండియన్ ఆర్మీ, సహస్రబల్, పోలీసులు హుటాహుటిన వచ్చి సహాయ కార్యక్రమాలు చేపట్టారు. మార్చినెలలో అరుణాచల్ ప్రదేశ్ లోని మండాల హిల్స్ ప్రాంతంలో ఇండియన్ ఆర్మీకి చెందిన ఏవియేషన్ చీతా హెలికాప్టర్ కూలింది.ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు మరణించారు.

## బలగం మొగిలయ్యకు దళితబంధు

**వరంగల్,మే4,(ప్రజా మంటలు):** బలగం మొగిలయ్యకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధును మంజూరు చేసిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బుడగజంగాల కళాకారులు పస్తం మొగిలయ్య, కొమురమ్మ దంపతులు బలగం సినిమాలో క్లైమాక్స్‌లో 'తోడుగా మా తోడుండి.. నీడగా మాతో నడిచి.. నువ్వెక్కాడెల్లినావు కొము రయ్యా..పాట పాడి ప్రేక్షకుల మన్ననలు పొందిన విషయం తెలిసిందే. కొంతకాలంగా మొగిలయ్యను వెంటాడుతున్న అనారోగ్య సమస్యలు,ఆయన కుటుంబం పడుతున్న కష్టాలపై వచ్చిన వార్తలు అందరినీ కలిచివేశాయి. దీంతో పలువురు దాతలు ముందుకు వచ్చి తోచిన ఆర్థిక సాయం అందించారు. మొగిలయ్య కుటుంబ పరిస్థితిని సీఎం దృష్టికి తీసుకెళ్లిన స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దళిత బంధు మంజూరుచేయించారు. మొగిలయ్య, కొమురమ్మ దంపతులు వచ్చి దళితబంధు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే పెద్దికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి విధానాలు నచ్చి వచ్చేవారిని ఆహ్వానిస్తాం

### కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య అవగాహనతో బిజెపివైపు చూపు

### కెసిఆర్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది: బండి

**కరీంనగర్,మే4,(ప్రజా మంటలు):** పార్టీలోకి ఎవరు వచ్చినా ఆహ్వానిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీజేపీలోకి వస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై బండి సంజయ్ స్పందించారు. కుటుంబ పాలన పోవాలంటే బీజేపీ రావాలన్నారు. పొంగులేటితో ఈటల బృందం భేటీ విషయమై తనకు సమాచారం లేదన్నారు. తనకు చెప్పకపోవటం తప్పేమీ కాదన్నారు. పార్టీలో ఎవరి పనులు వారు చేసుకుంటూ వెళ్తారన్నారు. తనకు తెలిసిన వారితో తాను.. ఈటలకు తెలిసిన వారితో ఆయన మాట్లాడుతున్నామని బండి సంజయ్ తెలిపారు. సీఎం కేసీఆర్ పై, బీఆర్ఎస్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రజలంతా బీజేపీ వైపే చూస్తున్నారని బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు సంఘీభావం తెలిపిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లితో సహా మోడీ నాయకత్వాన్ని, బీజేపీ విధానాలు నచ్చి ఎవరొచ్చినా పార్టీ లోకి ఆహ్వానిస్తామని తెలిపారు.ఖమ్మంలో పొంగులేటితో ఈటల బృందం చర్చలు జరుపుతున్న సంగతి తనకు తెలియదని బండి సంజయ్ చెప్పారు. పార్టీలో అన్ని తనకు తెలిసి జరగాల్సిన పనిలేదన్నారు. పార్టీలో ఎవరి పని వాళ్లు చేసుకుంటారని, అన్నీ తాను ఒక్కడినే చేయాలను కోవడం సరికాదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తాయని ఆ పార్టీ నేతలే చెప్పుకుంటున్నారని, అందుకే బీజేపీ వైపు ఉండాలని ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ సింగిల్ గానే పోటీ చేసి అధికారంలోకి వస్తుందని సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# నష్టపోయిన రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- తడిసిన ధాన్యం కొనుగోళ్లకు కెసిఆర్ ఆదేశం
- బిజెపి చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- అధికార పార్టీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**నిజామాబాద్,మే4 (ప్రజా మంటలు):** నిజామాబాద్‌లో రెండున్నర లక్షల మెట్రిక్ టన్నులు, కామారెడ్డి జిల్లాలో 50 వేల మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని ఇప్పటికే అధికార యంత్రాంగం సేకరించిందని సమాచారం.కామారెడ్డి జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందన్న అంచనాల మేరకు ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. 347 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా, ఇప్పటికే 313 చోట్ల తెరిచారు. 170 కేంద్రాల్లో ధాన్యం సేకరణ ఊపందుకుంటున్నది. ఇప్పటి వరకు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. 43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. దాదాపుగా 6 వేల మంది రైతుల నుంచి రూ.100 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించారు. ఎక్కడా గన్నీ సంచుల కొరత లేకుండా చూస్తున్నారు. ప్రస్తుతం రోజుకు సగటున 5 వేల మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని సేకరిస్తున్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ ప్రాంతాల్లో అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. వడ్ల గింజలు రాలి పోవడం మూలంగా హార్వెస్టింగ్ చేసే పరిస్థితి కూడా లేకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అయితే, తడిసిన ధాన్యం విషయంలో మాత్రం ఎలాంటి సాకులు చెప్పకుండా ధాన్యాన్ని కొనేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. యాసంగిలో భారీగా వరి సాగైంది. దీంతో నిజా మాబాద్ జిల్లాలో 482 ధాన్యం కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేయాలని నిర్ణయిం చారు. 456 సెంటర్లను ఇప్పటికే ప్రారంభించగా, 425 కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రారంభమైంది. వర్షాలతో సంబంధం లేకుండా పటిష్ట ఏర్పాట్ల మధ్య ధాన్యాన్ని సేకరిస్తున్నారు. సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్‌మిల్లులకు తరలిస్తున్నారు. వర్షాల నేపథ్యంలో కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలను ఫంక్షన్ హాళ్లు, ప్రత్యేక షెడ్లలో కొనసాగిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 29 వేల మంది రైతుల నుంచి ధాన్యం సేకరించారు. మొత్తం 2.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. వీటి మొత్తం విలువ సుమారుగా రూ.500 కోట్లు ఉంటుంది. సరాసరి రోజుకు సగటున నిజామాబాద్ జిల్లాలో 20 వేల నుంచి 30 వేల మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని సేకరించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐకేపీ కేంద్రాల



ద్వారా 19 వేల మెట్రిక్ టన్నులు, పీఏసీఎస్ ద్వారా అత్యధికంగా 2 లక్షల మెట్రిక్ టన్నులు, మెప్మా సెంటర్ల ద్వారా 910 మెట్రిక్ టన్నులు, వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా 6వేల మెట్రిక్ టన్నుల చొప్పున ధాన్యాన్ని సేకరించారు. రైతులను ఆదుకోవాల్సింది పోయి.. భారతీయ జనతా పార్టీ విర్శలకు దిగడం దారుణమని అధికార బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జీన్ రెడ్డి అన్నారు. ఓ వైపు పంట నష్టపోయిన దుఃఖంలో ఉన్న రైతుకు సాంత్వన చేకూర్చాల్సిన బాధ్యత గల రాజకీయ పార్టీ .. ఏకంగా వారిని తమ స్వార్థ రాజకీయం కోసం వాడుకుంటుండడం దారుణమని మండిపడ్డారు. కేంద్రం సాయం కోసం ఎదురు చూడకుండా రాష్ట్ర సర్కారు ఒకడుగు ముందుకేసి తడిసిన ధాన్యాన్ని సేకరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం తడిసిన ధాన్యం విషయంలో ఖరాకండిగా నిబంధనలను చూపి కొర్రీలు పెడుతుంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం నష్టాలను భరించి రైతుకు మేలు చేసేందుకు కృషి చేస్తోందని అన్నారు. ఇంతటి ఘనకార్యాన్ని ముఖ్య మంత్రి కేసీఆర్ తలపిస్తే బీజేపీ మాత్రం ఆయా చోట్ల కుటిల రాజ కీయాలకు తెర లేపింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెద్దలకు రైతులపై ప్రేముంటే సాయం ప్రకటించాలే కానీ చిల్లర మల్లర రాజకీయాలతో రైతును ఇబ్బంది పెట్టడం ఏంటంటూ విమర్శలు గుప్పించారు. రైతు పేరిట రాజకీయం చేయడంలో భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ముందే ఉంటుందన్నారు. కానీ అదే రైతులకు సాయం చేయడంలో మాత్రం కేంద్రంలోని బీజేపీ వెనుకడుగు వేస్తుంది. ఎంతసేపూ రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేసి బద్నాం చేయడం మినహా ప్రజలకు చేసే మంచి పనంటూ లేదన్నారు.

అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లితే రైతాంగాన్ని ఆదుకోవాలన్న సోయి కేంద్రానికి లేకుండా పోయింది. చాలా చోట్ల వరి కోతకు ముందే చేతికొచ్చిన పంట నేల రాలింది. కొన్ని చోట్ల కోసిన వరి ధాన్యం కుప్పలన్ని వరదలో కొట్టుకుపోవడం, తడిసి ముద్దవ్వడంతో రైతులు లబోదిబోమనే దుస్థితి ఏర్పడింది. బాధ్యత గల కెసిఆర్ ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్ట వివరాలను సేకరించేం దుకు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు తడిసిన ధాన్యాన్ని తప్పకుండా కొంటామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రకటించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సైతం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినప్పటికీ, బీజేపీ తమ రాజకీయ యావతో రైతులను గందరగోళపరిచే యత్నాలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు.

# సాయం కోసం అన్నదాతల ఎదురుచూపు

### తక్షణం ఆదుకోవాలని కోరుతున్న రైతన్నలు

### తడిసిన ధాన్యం కొనుగోళ్లకు ఎదురుచూపు

**హైదరాబాద్,మే4,(ప్రజా మంటలు):** తెలంగాణలో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. అన్నదాత చేతికి వచ్చిన వరిధాన్యం నేలపాలయ్యింది. పలుచోట్ల మామిడి తోటలు దెబ్బతిన్నాయి. చేతికి వచ్చిన పంట నేలరాలింది. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. అలాగే కొన్నిచోట్ల వాననీటిలో కొట్టుకుపోయింది.రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోవడంతో రైతన్న పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆరుగాలం పండించిన పంట కల్లాల్లో తడిసిముద్దయి పోవడంతో భారీ నష్టాల్ని మిగిల్చింది. చాలా చోట్ల ప్రభుత్వం వద్ద కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతన్న ధాన్యాన్ని కల్లాల్లోనే ఉంచాల్సి వచ్చింది. ఇటీవల కురిసిన వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసిపోయింది. కొన్ని చోట్ల మామిడి తోటలు, మిరపతోటలు ధ్వంసమయ్యాయి. కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి వర్షానికి తడిసిపోయింది. అకాల వర్షంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. అనేక జిల్లాల్లో పంటలు నేలకొరిగాయి. మామిడికాయలు రాలిపోయాయి. రోడ్లపై ఆరబెట్టిన వరి, మక్క జొన్న కుప్పలు తడిసి ముద్దయ్యాయి. కొన్ని చోట్ల కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలకు పంటలు నేలకొరి గాయి. కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ఈదురు గాలులకు పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.



విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. గత కొన్ని రోజులుగా ఎండవేడిమితో అల్లాడుతున్న నగర ప్రజలకు ఈ వర్షంతో ఒక్కసారిగా ఉపశమనంలభించింది. మరోమారు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దవడంతో.. రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. భారీ వర్షానికి రహదారులు చెరువులను తలపించాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులతో మామిడి కాయలు రాలిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లు వాన నీటిలో కొట్టుకుపోయాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షం కురియడంతో పంటపొలాల్లో ధాన్యం నేలరాలింది. భారీ వర్షానికి పలు మండలాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. ఐకేపీ సెంటర్లలో ముమ్మరంగా కొనుగోళ్లు జరుగుతుండగా ధాన్యం పెద్ద ఎత్తున కేంద్రాలకు వస్తుంది. ఇప్పటికే కొనుగోలు చేసినదానితో పాటు, కేంద్రాల వద్ద ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం కూడా భారీగానే ఉన్నది. ఇక కోతకు సిద్ధంగా చేలపై వరి సిద్ధంగా ఉన్నది. ఈ వర్షంతో చేను నేలబారి వడ్లు రాలే ప్రమాదం ఉన్నది. పలు జిల్లాల్లో కోత దశలో ఉన్న వరి చేలు.. గాలివానకు నేలకొరిగి నీటమునిగాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదని.. సకాలంలో కొనుగోళ్లు జరపడం లేదని వాపోయారు. వరి, మొక్కజొన్న రైతులు అకాల వర్షం కారణంగా తీవ్రంగా నష్టపోయారు. అటు నర్సంపేట వ్యాప్తంగా కురిసిన వర్షాలకు వరి, మామిడి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# చిత్ర పరిశ్రమ పెద్దదిక్కు కోల్పోయింది

### దాసరి లేని లోటు స్పష్టంగా ఉంది

### సినీ కార్మికుల కోసం జీవితాన్నే త్యాగం చేశారు

### చిత్రపురి కాలనీలో దాసరి విగ్రహాన్ని ఆవిష్కరించిన తలసాని

**హైదరాబాద్,మే4,(ప్రజా మంటలు):** దాసరి నారాయణరావు నిరంతరం కార్మికుల కోసం కృషి చేశారని సినిమాటోగ్రఫీశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. దాసరి మరణించిన తర్వాత తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దదిక్కు లేకుండా పోయిందన్నారు. దాసరితో తనకు మంచి అనుబంధం ఉండేదన్నారు. చిత్రపురి కాలనీ కోసం దాసరి ఎంతో కృషి చేశారని కొనియాడారు.





తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చిత్రపురి కాలనీ వాసులకు కూడా అందజేసేట్లు కృషి చేస్తామన్నారు. దాసరి వంటి గొప్ప వ్యక్తి మళ్లీ పుట్టరని వ్యాఖ్యానించారు. సినీ కార్మికుల గురించి తన జీవితాన్నే త్యాగం చేశారని చెప్పారు. దాసరి బతికి ఉన్నప్పుడు ఆయన ఇల్లు ధర్మసత్రం తరహాలో ఉండేదన్నారు. దాసరిని కోల్పోయిన తర్వాత కార్మికులకు ఆయన లేని లోటు తెలిసి వస్తుందని చెప్పారు. హైదరాబాద్ లోని చిత్రపురి కాలనీలో తెలుగు సినీ వర్కర్స్ కో -ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో దాసరి నారాయణరావు విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినిమాటోగ్రఫీశాఖ మంత్రి తలసాని హాజరై.. దాసరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాసరి నారాయణ రావు కుమారుడు అరుణ్ కుమార్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మరోవైపు.. ప్రముఖ నిర్మాత అశ్విన్‌దత్, అది శేషగిరి రావు కామెంట్స్ పైనా మంత్రి తలసాని స్పందించారు. నంది అవార్డులు ఇవ్వమని సినీ పరిశ్రమ తరపున ఎవరు ప్రభుత్వానికి సందేశం పంపలేదన్నారు. ఎవరు పడితే వాళ్లు అడిగితే నంది అవార్డులు ఇవ్వరని, కొందరు మీడియా కనిపిస్తే ఉత్సాహంగా మాట్లాడతారని చెప్పారు. వచ్చే ఏడాది తెలంగాణ ప్రభుత్వం తరపున నంది అవార్డులు అందిస్తామన్నారు.

# గవర్నర్ రాజకీయాలు మానాలి

### ధాన్యం కొనుగోలు కోసం కేంద్రాన్ని కోరాలి

### రైతులు కష్టాల్లో ఉంటే ఆదుకోని కేంద్రం

### మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి

**కరీంనగర్,మే4,(ప్రజా మంటలు):** రాష్ట్ర గవర్నర్ తమిళసై రాజకీయాలు మానుకోవాలని, అమె చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి గంగుల కమ లాకర్ మండిపడ్డారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి అండగా నిలిచి నష్టపరిహారం ఇప్పించేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో రైతుల పంట పొలాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు కట్టే జీఎస్టీ పన్నులతో కేంద్రం ఎంజాయ్ చేస్తుందని ప్రజలు, రైతులు కష్టాల్లో ఉంటే కేంద్రం సహకరించకపోవడం దారుణమన్నారు. వర్షాలతో ఇబ్బంది పడుతున్న సమయంలో గవర్నర్, కేంద్ర మంత్రు, ఎంపీ లు



చేయాల్సింది రాజకీయాలు కాదని హితవు పలికారు. తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రధానికి గవర్నర్ గా లేఖ రాయాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లు నిర్వహించే కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనలు సడలించేలా ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు. కల్లాల్లో తడిసిన ధాన్యంతో 67 కిలోల ఔటర్న్ రాదని, రైతులకు అండగా ఉండడం కోసం దీన్ని 50 కిలోలకు తగ్గించాలని కోరారు. రాజకీయ లబ్ది కోసం రైతులను రెచ్చగొట్టే విధంగా కాకుండా నష్టనివారణ కోసం చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గవర్నర్ సైతం బాధ్యత తీసుకుని ఎఫ్‌సీఐ అధికారులను పిలిచి కేంద్రంపై ఒత్తిడి పెంచి రైతుల్ని ఆదుకోవడంలో కలిసి రావాలన్నారు., అవసరమైతే కల్లాల వద్దకు రావాలని, తాము సైతం పరిస్థితులను వివరిస్తామన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు అండగా నష్టపరిహారం పదివేలు ప్రకటించారని దానికి అధనంగా కేంద్రం మరో 20 వేలు ప్రకటించాలని, తడిసిన ధాన్యం కొనడానికి నిబంధనలు సడలించాలని కోరారు. రూ. 43లక్షల కోట్ల బ్జడెట్ ఉన్న కేంద్రంలో రైతులను ఆదుకునేందుకు డబ్బులు లేవా లేక కేంద్ర పెద్దలకు మనసు లేదా అని ప్రశ్నించారు.

# 'మన బస్తి మన బడి' నిర్మాణపనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల మే 04 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ ఓల్డ్ హై స్కూల్ లో మన బస్తి మన బడి కార్యక్రమంలో భాగంగా 1 కోటి 60 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి





గదుల నిర్మాణ పనులను పరిశీలించి, వీధి వర్తకుల కోసం నిర్మిస్తున్న షెడ్లకు సంబంధించి ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు చుక్క నవీన్, బొడ్ల రాజు, కమిషనర్ డాక్టర్ నరేష్, డిఈ రాజేశ్వర్, నాయకులు కూతురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు ప్రకటించిన బి.ఎస్.పి.

**స్టేషన్ ఘన్‌పూర్ మే 04 (ప్రజామంటలు):** బహుజన్ సమాజ్ పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ నాయకులు జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం రఘునాథపల్లి మండల ఎం.పి.డి.ఓ. ఆఫీస్ ముందు సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బి.ఎస్.పి. మద్దతు




ప్రకటించింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి డా. తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ.... విద్యార్థులు కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నియామకాల భరోసా భద్రత కరువైందని అన్నారు. 9 సంవత్సరాలైనా నియామకాల కోసం ఇంకా కొట్లాడటమే సరిపోతుందని వాపోయారు. 2018 నోటిఫికేషన్ ద్వారా నెగటివ్ మార్కుల పరీక్షలో ఉత్తీర్ణులై ఉద్యోగాలు పొందిన 3 సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ నడుస్తున్న జి.ఓ నఉబర్ 26 ను ఆమోదించి మరొక సంవత్సరం ప్రొబేషన్ పీరియడ్ ను పెంచారు కానీ రెగ్యులరైజ్ చేయలేదని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి గడుస్తున్న ఈ 5 సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ ను కూడా సర్వీస్ లో భాగంగా కలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, సీనియర్ నాయకులు నల్ల రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జిడి యాకోబు, బీవీఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ నీరటి దీపక్ రాజ్ , ఎస్.ఎస్.యు. జిల్లా ఇన్చార్జ్ మాదారపు విజయ్, కలకోల రాజశేఖర్ పాల్గొన్నారు.



జడ్పిటిసి బాదినేని రాజేందర్ సమావేశాన్ని బహిష్కరిస్తున్న దసర్థి పూర్ణచందర్. మన లీడర్లు మన పక్షాన లేరని, చాటుకు ఏకపక్షంగా నిర్ణయం ఎప్పుడో జరిగిపోయిందని ఆవేదన. రాజు తలుసుకున్నాడు. పని అయిపోయింది. ఇక మన మాటతో ఏమి పనని మండిపాటు.

# కేటీఆర్ సభను విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్

**ఎల్కతుర్తి మే 04 ( ప్రజామంటలు):** నేడు హుస్నాబాద్ లో జరిగే మంత్రి కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. మంత్రి కేటీఆర్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. అనంతరం ఉదయం 11 గంటలకు బహిరంగ సభ ఉంటుందని, కావున మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.



# వేములవాడ అనువంశీకుల అర్చకత్వ పునరుద్ధరణకు పరిశీలన

- రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,
- బోయినపల్లి వినోద్ కుమార్ ల హామి

**వేములవాడ మే 04 (ప్రజామంటలు):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం అనువంశిక అర్చకత్వ పునరుద్దరణ అంశాన్ని పరిశీలిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హామి బుధవారం హామి ఇచ్చారు. వేములవాడ రాజన్న గుడిలో గత 12 వందల సంవత్సరాల నుండి 128 కుటుంబాలకు చెందిన అనువంశీక అర్చక కుటుంబాలు వారసత్వంగా పూజాదికాలు నిర్వహిస్తూ వస్తున్నారని, క్రమం తప్పక చతుష్కాల పూజలకు హాజరవుతున్నారని, ఈ ఆనువంశీక హక్కులను వెంటనే విభక్త ఆంధ్రప్రదేశ్ లాగా పునరుద్దరించాలని వేములవాడ అర్చక ఆనువంశీక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్. మామిడిపల్లి రాజన్న, అనువంశిక అర్చక సంక్షేమ సమితి అధ్యక్షులు గర్భకుర్తి వెంకన్న, సమితి ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి కృష్ణమూర్తి లు వేములవాడకు సమీపంలోని నాగారం గ్రామంలో ఒక దేవాలయ ప్రతిష్టకు విచ్చేసిన దేవాదాయ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలుసుకొని ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడు 1996 లో జస్టిస్ చల్లా కొండయ్య కమీషన్ ఆధారంగా వేములవాడ ఘర్పట్టి తో పాటుగా, ఆనువంశీక అర్చకత్వ హక్కులను రద్దు చేశారని, విభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో 2019లో అక్కడి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి ప్రభుత్వం యధావిధిగా పునరుద్దరించారని, అదే రీతిగా తెలంగాణలో కూడా పునరుద్ధరించాలని వేములవాడ రాజన్న గుడి ఆనువంశిక నేతలు కోరారు. తెలంగాణా రాష్ట్రంలో చిన్న దేవాలయాలకు ఆనువంశీక అర్చకత్వపు హక్కులను 2007లో డా. వైఎస్సార్ ప్రభుత్వం వారు పునురుద్దరించారని, పెద్ద ఆదాయమున్న దేవాలయాలకు పునరుద్దరించలేదని వీరు దేవాదాయ మంత్రికి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వందకోట్ల వరకు పెద్ద ఆదాయమున్న వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంకు తిరుపతి మాదిరిగా ఒక ప్రత్యేక ప్రతిపత్తి కల్పించాలని, ఇక్కడి గుడి ఆనువంశీక అర్చకత్వపు హక్కులను తిరిగి పునరుద్దరించాలని వీరు విజ్ఞప్తి చేశారు. విజ్ఞాపన పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డా. చెన్నమనేని రమేష్ బాబు ద్వార



దేవాదాయ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి అర్చక నేతలు అందజేశారు. దేవాదాయ మంత్రి వెంటే ఉన్న రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ చైర్మన్ బోయినపల్లి వినోద్ గారు స్పందిస్తూ త్వరలోనే ఒక విస్తృత సమావేశం ఏర్పాటు చేసి, వేములవాడ ఆనువంశీక అర్చకుల సమస్యలను చర్చించి, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి కి తీసుక వెళ్ళామని హామి ఇచ్చారు అని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆనువంశీక అర్చక ట్రస్టు, ప్రధాన కార్యదర్శి, డా. మామిడిపల్లి రాజన్న, సెల్ : 94920 29324 తెలిపారు.

# సుందరీకరణ పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తున్న మున్సిపల్ చైర్మన్

**జనగామ మే 04 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడం కోసం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ఏర్పాటు చేసిన పార్కు పసుల కొట్టాలకు, పందులకు అడ్డాగా మారాయని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. గురువారం సిపిఎం పార్టీ బృందం అంబేద్కర్ నగర్ లో నెలకొల్పిన పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ.... జనగాం జిల్లా కేంద్రానికి తలమానికంగా ఉన్న జనగామ పట్టణం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్నదని, జనగామ పట్టణం రోజురోజుకు విస్తరిస్తున్న ప్రజలకు వ్యాయామ కేంద్రాలు అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన అధికారులు ప్రజల ఆరోగ్యాలను పట్టించుకోవడంలేదని వారు అన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి పార్కులో ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. కానీ వాటికి రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆర్డీవో ఆఫీసు ఏసీపి ఆఫీస్ ముందు ఉన్న ఈ పార్కు పసుల కొట్టాలకు పందులకు కుక్కలకు అనేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని వారు అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ స్పందించి పార్కు పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణాన్ని అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వాడు కోరారు లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బాల్నా వెంకట



మల్లయ్య, కళ్యాణ లింగం నాయకులు కచ్చ గల వెంకటేష్, మారేడు వినోద్, వలబోజు కళ్యాణ్, కొమ్మ గోని రాజు, పోతుకనూరి కనుకచారి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని బిజెపి సర్కార్ మహిళల కోసం ఏం చేసిందో చెప్పాలి

- చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ దావ వసంత

**జగిత్యాల మే 04 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 64 మంది ఆడబిడ్డలకు 64 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మోతే రోడ్డులో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పీ ఛైర్మెన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే





మాట్లాడుతూ.... రాష్ట్రంలో 12 లక్షల పైన జగిత్యాల నియోజకవర్గంలో 12 వేల పైన కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేయటం జరిగింది. మహిళలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. మహిళల కోసం కళ్యాణ లక్ష్మి, కేసిఆర్ కిట్, షీ టీమ్స్, డబల్ బెడ్ రూం ఇండ్ల, ఆరోగ్య లక్ష్మి, అమ్మ ఒడి లాంటి కార్యక్రమాలు. ఫీజురీయింబర్స్మెంట్ పథకం ద్వారా ప్రతి ఏటా 2 కోట్ల పైన విద్యార్థుల కోసం నిధులకేటాయింపు. అంగన్ వాడి, ఆశా వర్కర్లు జీతాలు పెంచి గౌరవంగా చూస్తున్న సర్కార్. గతంలో పెళ్లి చేసి చూడు, ఇల్లు కట్టి చూడు అనే నానుడి ఉండేదని కానీ దాన్ని మారుస్తూ కేసిఆర్ డబల్ బెడ్ రూం ఇండ్లు, కళ్యాణ లక్ష్మి పథకం అందుబాటులోకి తెచ్చారు అని అన్నారు. జెడ్పీ ఛైర్మెన్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు. ఆడపిల్ల పెళ్లికి మేనమామ లెక్క 1 లక్ష 116 చెక్కు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్. కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ మహిళల కోసం ఏం చేసిందో చెప్పాలి. మతతత్వ రాజకీయాల కోసం బిజెపి పాకులాడుతున్నది. ప్రజలకు ఏం చేశారో చెప్పాలి. కేసిఆర్ సర్కార్ ఉంటే నే నిరుపేదలకు, మహిళలకు న్యాయం..

**తెలంగాణ రాష్టానికి కేసిఆర్ శ్రీరామ రక్ష..**

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సర్పంచుల ఫోరం చెరుకు జాన్, పాక్స్ చైర్మన్ సందీప్ రావు,రైతు బందు మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో నవీన్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, పాల్గొన్నారు.

# కొండగట్టు బ్రహ్మోత్సవాలకు ఎస్.పి.కి ఆహ్వానం

**జగిత్యాల/ మల్యాల మే 04 (ప్రజామంటలు):** కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో జరగనున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, జగిత్యాలను ఆలయ ఫౌండర్ ట్రస్టీ టి. మారుతి స్వామి, ఆలయ కార్య నిర్వహణ అధికారి టి. వెంకటేష్, ఆలయ ఏఈఓ శ్రీ బుద్ధి శ్రీనివాస్, ఆలయ స్థానాచార్యులు కపిందర్, ఉప ప్రధాన అర్చకులు మారుతీ, ఆలయ పర్యవేక్షకులు డి. సునీల్ కుమార్ సాదరంగా ఆహ్వానించినారు. అనంతరం శ్రీ స్వామివారి శేష వస్త్రం మరియు ప్రసాదం అందజేసి ఆశీర్వచనం అందజేశారు.



# శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన

### హాజరైన ఎమ్మెల్యే

**ఎల్కతుర్తి మే 05 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన సింగిల్ విండో చైర్మన్, కేడిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ శ్రీపతి రమ రవీందర్ గౌడ్ స్థానిక



సర్పంచ్ రజిత దేవేందర్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ.... గ్రామ ప్రజలందరూ బాగుండాలని సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొడిశాల సమ్మయ్య గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, భీమదేవరపల్లి జడ్పిటిసి వంగ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, ఎంపిటిసి చెవుల కొమురయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్, మాజీ ఎంపిటిసి పిట్టల మహేందర్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోతున్న రైతులను ఆదుకోవాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్


**ఎల్కతుర్తి మే 05 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో సూరారం గ్రామ శివారులో పులింటి రాజయ్య గొలుసు నేలకు ఒరగడంతోపాటు వడ్లు రాలిపోవడంతో పాటు గొలుసు నేలకు ఒరిగి మొలక రావడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 10000 ఇస్తామని ప్రకటించింది. కానీ ఒక్కొక్క రైతు



ఎక్రాకు 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణనకు తీసుకొని ప్రతి ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఎలుకదుర్తి మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. మీ ఆధీనంలో నష్టపరిహారం అందని యెడల కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని ప్రతి రైతుకు నష్టపరిహారం తప్పకుండా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాలు కూడా మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊటుకూరి రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మణ్ మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజకుమార్, మండల కార్యవర్గ సభ్యులు కంచల సదానందం, చంద మొండయ్య, అంబాల స్వామి, పట్నం సూర మొగిలి, ఇంజాల పోశయ్య, మంత్రుత్తి మల్లయ్య పాల్గొన్నారు.

# కల్లూరు గ్రామంలో ఇద్దరు కత్తితో పరస్పరం దాడి

**కోరుట్ల రూరల్ మే 05 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో





ఇద్దరు వ్యక్తులు కత్తి మరియు బీరు సీసాతో దాడి చేసుకొన్న ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే కథలాపూర్ మండలం బొమ్మేన గ్రామానికి చెందిన గండ్ల వంశీ కల్లూరు గ్రామానికి చెందిన తమ్మల్ల సంపత్ మధ్య గత రెండు సంవత్సరాల క్రితం ఒక విషయంలో తాగాదా ఏర్పడింది. కాగా నిన్న వంశీ తమ బంధువుల ఇంటికి రాగా ఈ విషయం తెలుకొన్న సంపత్ రాగా ఇద్దరు మాటా మాటా పెరిగి గొడవ పడ్డారు. తర్వాత సంపత్ వంశీపై కత్తితో దాడి చేశాడు వెంటనే వంశీ తన చేతిలో ఉన్న బీరు సీసాతో దాడి చేయగా ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామస్తులు పోలీస్ లకు ఫిర్యాదు చేయగా ఇద్దరినీ చికిత్స నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ శిబిరం ప్రారంభం

**వేలేరు మే 04 (ప్రజామంటలు):** నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ శిబిరాన్ని వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి గురువారం ప్రారంభించారు. ఫౌండేషన్ సీఈవో భరత్ మాట్లాడుతూ.... గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు తమ ఫౌండేషన్ తరపున సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అనే నినాదంతో వివిధ రంగాల్లో రాణించేందుకు ఉచిత శిక్షణ



శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగానే నేడు వేలేరు గ్రామంలో ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ తో పాటు ఎంప్లాయిమెంట్ కూడా చూపించబడనని తెలిపారు. అనంతరం సర్పంచ్ మాధవరెడ్డి మాట్లాడుతూ 15 రోజులు నడిచే ఇట్టి ఉచిత శిక్షణ శిబిరాన్ని గ్రామంలోని యువత సద్వినియోగం చేసుకొవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8886435973 సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి సద్దాం హుస్సేన్, ఎంపీటీసీ ఇట్టబోయిన సంధ్య, నిర్వాహకులు కిరణ్, రాజు, శిక్షణ అధికారి అనిల్, అభ్యర్థులు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రిలో పేషంట్ బ్యాగు గల్లంతు

### అప్పగించిన సెక్యూరిటీ

**సికింద్రాబాద్ మే 04 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి రేడియోలజీ డిపార్ట్మెంట్ వద్ద గురువారం ఉదయం ఓ పేషంట్ సహాయకుడు బ్యాగును మరిచిపోగా, తిరిగి సెక్యూరిటీ సిబ్బంది సదరు వ్యక్తికి అప్పగించారు.



మాణికేశ్వర్ నగర్ కు చెందిన బేబి అనే పేషంట్ గురువారం ఉదయం భర్తతో కలసి ఔట్ పేషంట్ వార్డుకు వచ్చి, అల్ట్రాసౌండ్ గది బయట మొబైల్ ఫోన్, నగదు డబ్బులు, ఆసుపత్రి పత్రాలతో కూడిన బ్యాగును మరిచిపోయారు. గమనించిన అక్కడి సిబ్బంది సెక్యూరిటీకి సమాచారం ఇవ్వగా, జీడీఎక్స్ సెక్యూరిటీ సూపర్ వైజర్ ఆంజనేయులు అక్కడికి చేరుకొని విచారణ జరిపి, పోలీసుల సమక్షంలో సదరు బ్యాగును పేషంట్ కు అప్పగించారు.

### బాస్కెట్ బాల్

# ఉచిత శిక్షణ శిభిరం

### ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మే 04 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ స్వామి వివేకానంద మినీ స్టేడియంలో బాస్కెట్ బాల్ స్పెషల్ క్యాంప్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా







ఎమ్మెల్యే మాట్లాడుతూ....క్రీడాకారుల కోసం ప్రజల కోసం పట్టణంలో ఒక్కో జిమ్ 14 లక్షలతో పట్టణ నలువైపులా ఏర్పాటు చేయటం జరిగింది.

**తెలంగాణ రాష్ట్రములో క్రీడలకు పెద్ద పీట...**

రాష్ట్రంలో గ్రామాల్లో, పట్టణాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు. మొట్ట మొదటగా దాతల సహకారంతో అంతర్గాంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు టివి సూర్యం, డా. మోర సుజిత్, డా. అమిత్, సీనియర్ నాయకులు, మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్పల్లి సుధాకర్, కేంద్ర విద్యాలయం ఓఎస్డి రాము, వశిష్ట ఇన్ యాజమాన్యం శ్రీధర్ రావు, డిసిబి బ్యాంక్ మేనేజర్ రాజేశం, కోచ్ లు శ్రీరామ్, విజ్ఞాన్, సామంత్, జంగిలి శశి, క్రీడా కారులు, విద్యార్థి విభాగం యంఏ అరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సీట్ల సంఖ్యను 10కి పెంచాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ వినతి

**జనగామ మే 04 (ప్రజామంటలు):** షెడ్యూల్ కులాల విద్యార్థులకు ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల్లో ఉచితంగా చదివిస్తుందని చెప్తూ ఇచ్చే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సీట్ల సంఖ్యలో జిల్లాకు ఒకటే కేటాయించడమంటే అర్హులకు అన్యాయం చేయడమే అవుతుందని, ప్రతిభ ఉండి చదివించుకోలేని అత్యంత నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద దళిత వర్గాల ఆవేదనను అధికారులు అర్థం చేసుకోనీ ఉన్నతాధికారులతో చర్చించి సీట్ల సంఖ్యను 10 కి పెంచి న్యాయం చేయాలని ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. జిల్లాకు కేటాయించే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సీట్ల సంఖ్యను పెంచాలని, బెస్ట్ అవైలబుల్ స్కీంను పకడ్బందీగా అమలు చేసి జిల్లాలోని ప్రముఖమైన ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలన్నింటికి ఈ స్కీమును వర్తింపజేస్తూ విద్యార్థులకు చదువును అందించాలని కోరుతూ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పలు స్కీముల ద్వారా ప్రవేటు, కార్పొరేటు పాఠశాలల్లో పేద వర్గాలకు ఉచితంగా చదువును అందించే అంశంలో అధికారుల నిర్లక్ష్యం, సమన్వయ లోపం వలన వచ్చే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉన్నదని, దళిత, అణగారిన, పేద వర్గాల కోసం, వారి అభివృద్ధి, పిల్లల చదువు, భవిష్యత్తు కోసం తీసుకునే నిర్ణయాలను సత్వరమే అమలు చేస్తూ క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సీట్లతో పాటుగా బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా రవాణా సౌకర్యం లేని సుదూర ప్రాంతాల్లో మరియు ప్రాధాన్యత లేని పాఠశాలల్లో అవకాశం కల్పించి చేతుల దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని, నోటిఫికేషన్ పత్రికా ప్రచురణకి ఇస్తున్నామని, పాఠశాలల వారే దరఖాస్తు చేసుకోవడం లేదని చెప్తూ సంబంధిత కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో అవగాహన కల్పించకుండా, వారిని దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించకుండా ఉండడం ద్వారానే అర్హులైన పేద వర్గాలకు నష్టం జరుగుతుందని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఇట్టి విషయంలో మానిటరింగ్ చేసి అన్ని ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో ఒకటి నుండి పది వరకు ఇచ్చే సీట్లలో భాగంగా



ఒకటో తరగతి మరియు ఐదవ తరగతికి జిల్లాలోని ప్రముఖమైన పాఠశాలలన్నింటికి ఈస్కీమును వర్తింపజేసీ ఉచితంగా పేద వర్గాలకు ఆయా పాఠశాలలో విద్యను అందించి న్యాయం చేయాలని అన్నారు. పేద వర్గాల కోసం వచ్చే ఏ అవకాశం అయినా అది సకాలంలో అందేలా వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారుల మీద ఉన్నదని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో జీడి రమేష్ మాదిగ, కట్ట ప్రశాంత్ మాదిగ, సుకన్య, రడపాక ఆదాం, అశోక్, చైతన్య, ప్రవంతి, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న బుగ్గారం ప్రజల తిరుగుబాటు

- జడ్పీటిసి 'బాదినేని' సమావేశాన్ని బహిష్కరించిన బుగ్గారం ప్రజలు
- ప్రజలకు అణువుగాని చోట మండల కార్యాలయాలా..?
- ప్రజల పక్షాన లేని బుగ్గారం పాలకులు
- అంబేద్కర్ విగ్రహానికి బుగ్గారం వాసుల వినతిపత్రం

**బుగ్గారం మే 05 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ప్రజల తిరుగుబాటు మరింత ఊపందుకున్నది. మండల కార్యాలయాల స్థలాల గూర్చి గురువారం స్థానిక పోచమ్మ పంక్షన్ హాల్ లో బుగ్గారం జడ్పిటిసి 'బాదినేని రాజేందర్' నిర్వహించిన మండల స్థాయి సమావేశాన్ని బుగ్గారం గ్రామ ప్రజలు బహిష్కరించారు. మండల కార్యాలయాల నిర్మాణంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు అవలంబిస్తున్న ఏకపక్ష ధోరణిని వారు ముక్తకంఠంతో ఖండించారు. ప్రజలకు అనువైన స్థలంలో, అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా మండల కార్యాలయాలు నిర్మించాలని బుగ్గారం ప్రజలు కోరారు. ఊర్లకు దూరంగా అత్యంత లోతుతో పెద్ద పరుపు బండలతో నిండిఉన్న, నీటి చుక్క కూడా దొరకని "ఎదుల బోర్ల" గుట్టల్లో మండల కార్యాలయాల నిర్మాణం చేపట్టడం సమంజసం కాదన్నారు. దీనితో ప్రజలకు అనేక ఇబ్బందులు తలెత్తనున్నాయని బుగ్గారం ప్రజలు సూచించారు. పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ బుగ్గారం నడి బొడ్డున ప్రజల నివాస ప్రాంతాల్లో గానీ, మెయిన్ రోడ్డుకు గానీ 30 ఫీట్ల రోడ్ల వెడల్పుతో పాటు తగిన విస్తీర్ణం గల పార్కింగ్ స్థలం కలిగి ఉండేలా స్థల సేకరణ చేసి అప్పగిస్తామని బుగ్గారం వాసులు తెలిపినా జడ్పిటిసి బాదినేని రాజేందర్ పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు నిరీక్షించినా.... మా సూచనలు, సలహాలు కనీసం విని ఆలోచన కూడా చేయలేని ఈ సమావేశం మాకెందుకని ఓపిక నశించిన బుగ్గారం ప్రజలు జడ్పిటిసి బాదినేని రాజేందర్ ప్రవర్తన పై మండిపడ్డారు. వ్యతిరేకంగా పలు నినాదాలు చేస్తూ సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చారు. అనంతరం స్థానిక బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మా ప్రజా ప్రతినిధుల మనస్సు మార్చి మండల కార్యాలయాల నిర్మాణం ప్రజాకూడలి ప్రదేశాల్లో గానీ, అణువైన స్థలంలో గానీ జరిగేలా చూడాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కోరారు. ప్రజల పక్షాన లేని పాలక ప్రజా ప్రతినిధులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు దసర్థి పూర్ణచందర్ మాట్లాడుతూ.... గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, స్థానిక జడ్పిటిసి బాదినేని రాజేందర్ బుగ్గారం గ్రామానికి తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కనీసం మా సూచన లను కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఈశ్వరా... మీరే మాకు మండలం ఇచ్చారు.**

ఇక మీరే మా మండలాన్ని కాపాడాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఆయన కోరారు. మాజీ వార్డ్ సభ్యులైన వీరమల్ల సందీప్ మాట్లాడుతూ.... ప్రజల పక్షాన లేని బుగ్గారం పాలకులు వెంటనే





రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది రూపాయల ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. మండల ఏర్పాటు కోసం వార్డ్ సభ్యుడిగా గతంలో తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ మాట్లాడుతూ....మండల కార్యాలయాల నిర్మాణంలో బుగ్గారం కు అన్యాయం జరుగుతుందన్నారు. న్యాయ పోరాటానికి మేమంతా సిద్ధం అని స్పష్టం చేశారు. ప్రజలంతా కోరుకుంటున్నట్లు అనువైన స్థలాల్లోనే కార్యాలయాలు నిర్మించాలని ఆయన కోరారు.

# జేపిఎస్, ఓపిఎస్ లను వెంటనే రెగ్యూలర్ చేసి ఆదుకోవాలి

- సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణరావు

**కోరుట్ల టౌన్ మే 05 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గం మెటుపల్లి, కోరుట్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శాంతియుతంగా జరుగుతున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ సెక్రెటరీల నిరసనకు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణరావు పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ దత్తపుత్రికగా చెప్పుకునే పల్లెప్రగతి కార్యక్రమంలో కార్యదర్శులు అహర్నిశలు పనిచేశారని, తెలంగాణకు పారిశుధ్యంలో ఎన్నో అవార్డులు రావడానికి పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వీరు చేసిన సేవలు అభినందనీయమని తెలుపుతూ ఈ క్రింది డిమాండ్లకు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేసి, గడిచిన 4 ఏ%శీ%ల్ల కాలాన్ని ప్రొబేషన్ కాలంగా గుర్తించాలి. ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జేపిఎస్ ఉద్యోగులుగా ప్రమోట్ చేయాలి. 371జీవో వలన నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేసి పరస్పర మరియు స్పౌస్ బదిలీలు చేపట్టాలి. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టాలి. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీ కార్యదర్శుల సేవలను వారి యొక్క విలువైన సమయాన్ని గ్రామాల అభివృద్ధికి వారు కృషి చేసే విధానాన్ని పరిగణలోకి తీసుకోని వారియొక్క ప్రమోషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోని వారికి న్యాయం చేస్తామని హామీయిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా



కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి బాపూజీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మెటుపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇళ్లేందుల రాజు, పార్టీ సీనియర్ నాయకులు డా. బెజ్జారపు శ్రీనివాస్, న్యాయవాదులు, పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ హఫీజ్, కొమిరెడ్డి లింగారెడ్డి, ఇబ్రహీంపట్నం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి చైతన్య, చెన్నూరి శివకుమార్, సంగెం సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి, ఎస్టి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శిగా నమిండ్ల రాజేశ్వర్ రావు

**సైదాపూర్ మే 04 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం లోని ఎలబోతారం గ్రామానికి చెందిన వార్త విలేకరి జిల్లా ఉపాధ్యక్షులు సైదాపూర్ మండల్ నామిండ్ల రాజేశ్వర్ రావు ఎస్సి, ఎస్టి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ తెలిపారు. కరీంనగర్ లో %ంఎ ర్% వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మైలారపు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా విజయ్ శంకర్, ఉపాధ్యక్షులుగా టేకుల సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మ్రరి రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరెల్లి మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ధన్వంతరి ఆలయంలో పంచసూక్త అరుణ హెూమం

**జగిత్యాల మే 04 (ప్రజామంటలు):** స్థానిక చింతకుంట చెరువు సమీపంలో 108 స్తంభాలతో నిర్మాణమైన సూర్య భగవాన్ మహాలక్ష్మి సహిత, శ్రీ ధన్వంతరి దేవాలయం, పంచమ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈరోజు పంచసూక్త అరుణ హెూమం జరిగింది. వేధ బ్రాహ్మణోత్తముల



మంత్రోచ్ఛారణల మధ్య హెూమం వైభవంగా జరిగింది. అనంతరం అన్నదానం జరిగింది. రేపు శుక్రవారం ధన్వంతరి కళ్యాణమ్ ఉంటుందని, కళ్యాణం అనంతరం, అన్నదాన కార్యక్రమం ఉంటుందని, నిర్వాహకులు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో డాక్టర్ రాజన్న, పాల్తేపు శంకర్, గట్టు రాజేందర్, తవుటు రామచంద్రం, విద్యాసాగర్ రావు, ఆలయ అర్చకులు చిలక ముక్కు నాగరాజు ఆచార్య, విష్ణు ఆచార్య, ఫణిమాధవాచార్య, మాతలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సత్యనారాయణ

**కోరుట్ల టౌన్ మే 05 (ప్రజామంటలు):** విద్యుత్ ప్రమాదాల పట్ల క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వాటిని నివారించి ప్రజల, జంతువుల విలువైన ప్రాణాల్ని కాపాడాలని జగిత్యాల ఎస్ఈ సత్యనారాయణ డివిజన్ స్థాయి అవగాహన సదస్సులో పిలుపునిచ్చారు. విద్యుత్ ప్రమాదాలు-నివారణ చర్యలు అనే అంశం పై మెటుపల్లి డివిజన్ ఇంజినీర్లు, ఉద్యోగులు, ఆర్టిజన్లు, అన్-మ్యాన్డ్ కార్మికులనుద్దేశించి కోరుట్ల పట్టణంలోని ప్రయివేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ప్రసంగించారు. గత ఆర్థిక సంవత్సరంలో సుమారు 32 మనుషులు, 59 జంతువులు విద్యుత్ ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోయారని, ఇది దురదృష్టకరమని ఇందుకుగాను పక్కా ప్రణాళికలు రూపొందించి నెట్వర్క్ బలోపేతం చేయాలని ఉద్బోధించారు. ఉద్యోగులు విధుల పట్ల అలక్ష్యం వహించరాదని, ప్రమాదాలు ముందే గ్రహించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది తమ దృష్టికి వచ్చిన లైన్ల లోపాలు సెక్షన్ ఆఫీస్ లో ఉన్న ఫీల్డ్-అబ్సర్వేషన్ రిజిష్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వాటి దిద్దుబాటుకు ఏఈ, ఏడీఈ లదే పూర్తి బాధ్యత అని అందుకు వారు





అంచనాలు రూపొందించి మంజూరు పొందాలని చెప్పారు. ప్రతీ కార్మికుడు తను పనిచేసే లైన్ గురించి పూర్తి అవగాహన పొందాలని, ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వేసుకున్న తర్వాతనే పోల్ ఎక్కాలని లేని యెడల ప్రాణాలకు ప్రమాదం అని చెప్పారు. ఇంటినుండి బయల్దేరిన కార్మికుడి కొరకు అతని కుటుంబసభ్యులు వేయికళ్ళతో ప్రతీరోజు చూస్తూ ఉంటారన్న విషయం మర్చిపోవద్దన్నారు. కింది స్థాయిలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమని, కొత్తగా నియామకాలు, నోటిఫికేషన్ లు, ప్రభుత్వ అనుమతులకు రావటానికి కొంత సమయం పడుతుందని, అంతవరకు ప్రస్తుతం ఉన్న సిబ్బంది ఎక్కువ పని చేసి వినియోగదారుల సేవల్లో ఎలాంటి లోపాలు రాకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి డిఈ తిరుపతి, ఎమ్మార్టీ డిఈ రవీందర్, ఏడీఈ లు మనోహర్, శ్రీనివాసరావు, రాజబ్రహ్మాచారి, ఏఏఓ శంకర్, వివిధ మండలాల ఏఈ లు, సుమారు 200మంది సిబ్బంది పాల్గొన్నారు.

# తై బజారు పన్ను రద్దు చేయాలి

## ఎన్‌హెచ్‌ఎఫ్ అధ్యక్షులు శాహిద్ మొహమ్మద్ శేఖ్

**కోరుట్ల టౌన్ మే 05 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో చిరువ్యాపారుల వద్ద వసూలు చేస్తున్న తై బజారు పన్ను ను వెంటనే ఆపాలని లేనిచో కోరుట్ల మున్సిపల్ పై హై కోర్టులో కేసువేస్తామని ఎన్‌హెచ్‌ఎఫ్ అధ్యక్షులు షాహిద్



మొహమ్మద్ శేఖ్ పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్ను విషయంలో గతంలో చాలా సార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకొన్నను పట్టించుకోవడం లేదని నిన్న హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయలో అల్ ఇండియా ఎన్‌హెచ్‌ఎఫ్ అధ్యక్షులు మీర్ ఇనాయ త్,ఆలీ బషీర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ.... తెలంగాణ లోని అన్ని మున్సిపాలిటీల్లో తై బజారు పన్ను తీసివేయడం జరిగిందని జగిత్యాల, కరీంనగర్ మున్సిపాలిటీల్లో కూడా ఈ పన్నువసూలు లేదని కావున 15 రోజులలో తై బజారు పన్ను తీసివేయకపోతే హైకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు.

# హీరోయిన్‌తో రొమాన్స్ సదర్భంగా ప్రమాదం

## సముద్రంలో పడిపోగా..కాపాడిన కావ్యా, కెమెరామెన్



సినిమా షూటింగ్ సందర్భంగా సముద్రంలో పడిపోయిన తనను హీరోయిన్ కావ్య థాపర్ , కెమెరామెన్ అసిస్టెంట్స్ రక్షించారని హీరో విజయ్ ఆంటోని చెప్పారు. భవిష్యత్‌లో విజయ్, అజిత్ వంటి స్టార్ హీరోలను డైరెక్ట్ చేయాలని ఉందని ఆయన తెలిపారు. విజయ్ ఆంటోని – కావ్య థాపర్ జంటగా నటించిన చిత్రం 'పిచ్చైకారన్–2'. ఈ నెల 19న విడుదలకు సిద్ధమైంది. రాధారవి, వైజీ మహేంద్రన్, మన్సూర్ అలీఖాన్, హరీశ్ పెరాడి, జాన్ విజయ్, దేవ్ గిల్, యోగిబాబు తదితరులు నటించారు. విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానరుపై నిర్మాత ఫాతిమా విజయ్ ఆంటోని నిర్మించారు. ఈ మూవీ ట్రైలర్‌ను గత నెలలో విడుదల చేయగా, మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర బృందం తాజాగా చెన్నైలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో హీరో విజయ్ ఆంటోని మాట్లాడుతూ.. సాధారణంగా ఫైట్ సన్నివేశాల చిత్రీకరణ సమయంలో నటీనటులు గాయపడుతుంటారు. కానీ, నేను హీరోయిన్‌తో రొమాన్స్ చేసే సన్నివేశ చిత్రీకరణ సమయంలో గాయపడ్డాను. ఈ ప్రమాదం జరిగిన తర్వాత సముద్రంలో పడిపోయిన నన్ను హీరోయిన్, కెమెరామెన్ అసిస్టెంట్స్ రక్షించారు. ఈ చిత్రం 'పిచ్చైకారన్' కథకు సీక్వెల్ కాదు. ఇది వేరే స్టోరీ. ఎమోషన్స్ పుష్కలంగా ఉంటాయి. క్లైమాక్స్ సన్నివేశంలో కచ్చితంగా ప్రతి ఒక్కరూ కన్నీరు పెట్టుకుంటారు. ఈ చిత్రానికి యాదృచ్ఛికంగా దర్శకత్వం వహించాను. ప్రమాదం తర్వాత ఎంతో యాక్టివ్‌గా ఉన్నాను. ముఖంపై చిన్న మచ్చలు మినహా ఆరోగ్యపరంగా బాగున్నాను. నా చిత్రాల్లో కొత్తవారికి అవకాశం ఇవ్వడానికి కారణం ఉంది. నా కెరీర్ ఆరంభంలో అవకాశాల కోసం ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా. అలాంటి పరిస్థితి ఎదురుకాకూడదని ప్రతిభావంతులైన కొత్తవారికి అవకాశం ఇస్తున్నాను. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హీరోయిన్ కావ్య థాపర్, చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడారు. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదలయ్యే ఈ చిత్రానికి సంగీతం కూడా విజయ్ ఆంటోనీనే అందించారు

# శరత్ బాబు కోలుకుంటున్నాడు

## మరోమారు స్పష్టం చేసిన కుటుంబ సభ్యులు



ప్రముఖ సీనియర్ నటుడు శరత్ బాబు ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని ఆయన సోదరుడి కుమారుడు ఆయుష్ తేజ స్పష్టం చేశారు. శరత్ బాబు ఆరోగ్యంపై దయచేసి ఎలాంటి తప్పుడు ప్రచారం చేయకండంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన త్వరలోనే కోలుకుం టాడని డాక్టర్లు చెప్పినట్టు ఆయుష్ వెల్లడించారు. శరత్ బాబు త్వరగా కోలుకోవాలని కోరుకునే ఫ్యాన్స్‌కు, శ్రేయాభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు శరత్ బాబు హెల్త్ పై ఆయన సోదరి స్పందించారు. సోషల్ మీడియాలో శరత్ బాబు గురించి తప్పుడు వార్తలు వస్తున్నాయన్నారు. ఆయన ప్రస్తుతం కొంచెం రికవరీ అయ్యి, వేరే రూమ్ కి షిఫ్ట్ చేశారని చెప్పారు, తొందర్లోనే శరత్ బాబు పూర్తిగా కోలుకొని మీడియాతో మాట్లాడతారని ఆశిస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న వార్తలేవీ నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. కొన్ని రోజుల క్రితం శరత్ బాబు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌లో చేరారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు ఇంతకుమునుపే వెల్లడించారు. 71 ఏళ్ల శరత్ బాబుకు వెంటిలేటర్‌పై వైద్యం అందిస్తున్నామని డాక్టర్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయన కన్నుమూశారని పలు వార్తలు వచ్చాయి. దీంతో చాలా మంది సోషల్ మీడియాలో శరత్ బాబు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ పోస్టులు కూడా పెట్టారు. దీంతో కొన్ని వార్తా వెబ్‌సైట్లు సైతం వార్తలు రాసేశాయి. వీటిని చూసిన శరత్ బాబు సోదరి స్పందించారు. మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. శరత్ బాబు ఆరోగ్యం బాగానే ఉందని.. ఐసీయూ నుంచి సాధారణ గదికి మార్చి వైద్యం అందిస్తున్నామని స్పష్టం చేశారు. మరోవైపు, తమ స్వగ్రామంలో ఉన్న శరత్ బాబు సోదరుడు కూడా ఆయన చనిపోలేదని మీడియాకు వెల్లడించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- పుట్టి పెరిగిన గ్రామంతో పాటు
- చదువు చెప్పిన పాఠశాల అభివృద్ధిలో అండగా ఉంటా
- పూర్వ విద్యార్థి, రియల్ ఎస్టేట్ వ్యాపారి: నందికొండ తిరుపతిరెడ్డి

**చిగురుమామిడి మే 04 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో తాను పుట్టి పెరగడంతో పాటు చదువు నేర్చుకున్న పాఠశాల అభివృద్ధికి తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి నందికొండ తిరుపతిరెడ్డి అన్నారు. గతంలో సైతం గ్రామ అభివృద్ధికి దేవాలయ పాఠశాల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందించడం జరిగిందని కరోనా సమయంలో సైతం నిత్యవసర సరుకులు తదితర సరుకులు అందించడం జరిగిందని తెలిపారు. ఎప్పుడో చిన్నప్పుడు చదువు నేర్చుకుని ఎక్కడికెడికో వెళ్ళిపోయి 30 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఇందుర్తి ప్రభుత్వ పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు గురువులు ప్రస్తుత ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు అప్పటి హెచ్‌ఎం వెంకటయ్య తోపాటు ఉపాధ్యాయులు రామచంద్రం, జై సింగ్, చింతపూల సుధాకర్, నరహరి లక్ష్మణ చారి, వెంకట నారాయణ, కొమురల్లి, ఆనాటి అటెండర్లు ఎల్లమ్మ, కనుకయ్య లను పూర్వ విద్యార్థులు శాలువా, మెమొంటో పూలదండతో ఘనంగా సన్మానించి వారికి పాదాభివందనం చేసి ఆశీస్సులను తీసుకున్నారు చిన్ననాటి జ్ఞాపకాలను పాఠశాల అప్పటి ఇప్పటి స్థితిగతులను ఒకరి ఒకరు చెప్పుకుంటూ ఆటపాట ముచ్చటలతో బాల్యం వలె రోజంతా గడిపారు పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వచ్చిన గురువులతోపాటు విద్యార్థిని విద్యార్థులకు మిత్రులకు తదితరులకు మంచి రుచికరమైన భోజనంతో పాటు తదితర సొంత ఖర్చులతో అన్నదానం చేసిన నందికొండ తిరుపతిరెడ్డిని ఉపాధ్యాయులతోపాటు తోటి విద్యార్థులు అభినందించి శాలువా మేమంటూ ఘనంగా సన్మానించారు ఈ సమ్మేళనం కోసం ఎక్కడెక్కడో ఉన్న 100 మంది విద్యార్థుల కోసం గత రెండు మూడు నెలలుగా టీం వర్క్ చేసి ఏకతాటిపై లోకల్ గా కష్టపడ్డ విద్యార్థులు పెందోట రఘునాథ చారి ఆకుల శ్రీను, అందే పోశయ్య కరీంనగర్ విద్యార్థులు గునుకుల మహేందర్ రెడ్డి గట్టు బాబు తోపాటు మహిళా విద్యార్థులను తదితరులను తోటి





విద్యార్థులు గురువులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు విజయలక్ష్మి, రమాదేవి, స్వరూప, మావురవ్వ లక్ష్మి, విజయ, మమత, పద్మ, అఖిల, లావణ్య, ఖతీజ, రజియా, మాధవి, లక్ష్మి, వెన్నం భూపతి రెడ్డి, గునుకుల రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దొనపాటి రాజిరెడ్డి, కొమురయ్య, తిరుపతి, శ్రీశైలం, మల్లేశం, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, అంజయ్య, జనార్ధన చారి, రాములు, ప్రభాకర్ రెడ్డి, అంజి, లక్ష్మణ్ తో పాటు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ.ఎస్.ఐ. డైరెక్టరేట్ ఆఫీస్ ఎదుట స్టాఫ్ నర్సుల ధర్నా

- పెరిగిన జీతాలు అమలు చేయాలని డిమాండ్
- లేనిపక్షంలో ఈనెల 17 నుంచి సమ్మె చేస్తామని నోటీసు

**సికింద్రాబాద్ మే 04 (ప్రజామంటలు):** ఈ.ఎస్.ఐ డైరెక్టరేట్ పరిధిలోని ఔట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సులతో సమానంగా జీతాలివ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం భోలక్ పూర్ లోని ఈ.ఎస్.ఐ డైరెక్టరేట్ ఆఫీస్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఈఎస్ఐ వింగ్ (ఏఐటీయూసీ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎం నరసింహ లు మాట్లాడుతూ....గత 15 ఏండ్లుగా ఈ.ఎస్.ఐ డైరెక్టర్ పరిధిలో నాచారం, ఆర్.సీ.పురం, జీడిమెట్ల, వరంగల్ జెడీ, హైదరాబాద్ జెడీ పరిధిలో 300 మంది నర్సింగ్ సిబ్బంది ఔట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తుండగా, వీరికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఇస్తున్నట్లుగా రూ 32వేల368 కాకుండా, కేవలం 22,750 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి పీఆర్సీ వర్తింప చేసినట్లుగా వీరికి కూడ అమలు చేయాలని కోరారు. ఈ విషయమై గత రెండేళ్ళుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా, ఈ.ఎస్.ఐ డైరెక్టర్ కార్యాలయంలోని అధికారుల నిర్లక్ష్యం కారణంగా జీతాలు పెరగడం లేదన్నారు. వెంటనే ఈ.ఎస్.ఐ డైరెక్టరేట్ పరిధిలోని 300 మంది నర్సులకు జీతాలు పెంచాలని లేనిపక్షంలో ఈనెల 17 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని నర్సులు ఈ.ఎస్.ఐ అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీకి సమ్మె నోటీస్ ను అందచేశారు. ఈ.ఎస్.ఐ కి పూర్తిస్థాయి డైరెక్టర్ లేకపోవడంతో ఆఫీస్ లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నర్సింగ్ సిబ్బందికి 35 క్యాజువల్ లీవులు ఇవ్వాలని కోరారు. తమకు ఏరియర్స్ తో కూడిన జీతాల పెంపు








అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వెంకటరాజ్యం, బొడ్డుపల్లి కిషన్, నర్సింగ్ సిబ్బంది నాగమణి, మేరీ, సుమలత, కళ్యాణీ, మంగమ్మ, స్వాతి, మహేశ్వరీ, సుహాసిని, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల కోసం

# మే 8న ఆదిపురుష్ ట్రైలర్

## ఎంపిక చేసిన థియేటర్లలో ప్రదర్శించేలా ఏర్పాట్లు

ఓంరౌత్ దర్శకత్వం వహించిన ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్' సినిమా జూన్ 16న విడుదల తేదీని ఖరారు చేసుకుంది. అందులో ఎటువంటి మార్పు లేదని తెలిసింది. అయితే ఈ సినిమా ట్రైలర్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ప్రభాస్ అభిమానులకు ఒక గుడ్ న్యూస్ లభించబోతోంది. ఈ ట్రైలర్ 3డిలో చూపించబోతున్నట్టుగా తెలిసింది. అయితే ఇది ముందు అభిమానులకు మాత్రమే చూపించమని ప్రభాస్ చాలా గట్టిగా చెప్పడంతో ఈ చిత్ర నిర్వాహకులు మే 8వ తేదీన ఈ ట్రైలర్ అభిమానులకు చూపిస్తారని తెలిసింది. దేశం అంతా వున్న ప్రభాస్ అభిమానులకు, కొన్ని థియేటర్స్ సెలెక్ట్ చేసి అందులో ఈ ట్రైలర్ స్క్రీనింగ్ చేస్తారని తెలిసింది. అందులో భాగంగానే ఆంధ్ర, తెలంగాణలో కూడా కొన్ని థియేటర్స్‌ని సెలెక్ట్ చేసి అభిమానులకు మే 8వ తేదీ రాత్రి చూపిస్తారని తెలిసింది. ఆ తరువాత మే 9 వ తేదీన ట్రైలర్ డిజిటల్ గా విడుదల చేస్తారని తెలిసింది. ఆదిపురుష్' నిర్వాహకులు ఈ సినిమా ప్రచారాన్ని భారీ ఎత్తున చెయ్యడానికి కూడా నిర్ణయించుకున్నారని తెలిసింది. ఎందుకంటే ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకలు దేశం అంతా జరుగుతాయని అంటున్నారు. అందులో భాగం గానే ముందుగా ముంబై లో మే 8, 9 న గానీ ఒక మీడియా సమావేశం ఉంటుంది అని కూడా తెలిసింది. అలాగే తిరుపతి, హైదరాబాద్ లలో రెండు రాష్ట్రాల్లో రెండు చోట్ల ఈ చిత్ర ప్రచార ఈవెంట్ లు చెయ్యడానికి చిత్ర నిర్వాహకులు సన్నాహాలు



చేస్తున్నట్టు కూడా తెలిసింది. రామాయణం' ఆధారంగా తీసిన ఈ సినిమాలో ప్రభాస్ రాముడుగా కనిపిస్తే, కృతి సనన్ సీతగా వేసింది. రావణాసురిడిగా సైఫ్ అలీ ఖావేశాడు. ఈ సినిమా న్యూయార్క్ లో జరిగే ట్రిబెకా ఫెస్టివల్‌లో జూన్ 13 న ప్రీమియర్ వేస్తున్నారు.



# కోల్‌కతా వీధుల్లో భోళాశంకర్ చక్కర్లు

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం భోళా శంకర్ షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. వేదాళమ్ రీమేక్‌గా వస్తున్న ఈ చిత్రాన్ని మెహర్ రమేశ్ డైరెక్ట్ చేస్తున్నాడు. చిరంజీవి టీం నయా షెడ్యూల్‌లో భాగంగా ఇప్పటికే కోల్‌కతాలో ల్యాండ్ అయింది. యమహా నగరి వీధుల్లో భోళా శంకర్ షూటింగ్‌కు సంబంధించిన స్టిల్స్ ను ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ట్విట్టర్ ద్వారా షేర్ చేసింది. తాజా న్యూస్ ప్రకారం భోళా శంకర్ షూటింగ్ విక్టోరియా మెమోరియల్‌లో కొనసాగుతోంది. మరోవైపు తమన్నా లుక్ ఒకటి కూడా నెట్టింట చక్కర్లు కొడుతోంది. చిరంజీవి నటించిన కోల్‌కతా బ్యాక్ డ్రాప్‌లో సాగే చూడాలని ఉంది చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిందని తెలిసిందే. భోళాశంకర్ కోసం చిరంజీవి మరోసారి ఇదే సిటీలో ఉండటంతో సినిమా షూట్ కోసం టీమ్ ఇక్కడికి చేరుకుంది. భోళాశంకర్ చిత్రాన్ని ఆగస్టు 11న విడుదల చేయబోతు న్నారు. ఈ చిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నాడు. భోళా శంకర్‌లో మురళీ శర్మ, రఘుబాబు, రావు రమేశ్, వెన్నెల కిశోర్, పీ రవి శంకర్, ప్రగతి, శ్రీముఖి, బిత్తిరి సత్తి, రష్మీ గౌతమ్, ఉత్తేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన పోస్టర్‌తో.. చిరంజీవి మరోసారి ఇందులో ట్యాక్సీ డ్రైవర్‌గా ఎంటర్‌టైన్ చేయబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ చిత్రంలో మిల్కీ బ్యూటీ తమన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. చిరంజీవి సోదరిగా నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ నటిస్తోంది. హైదరాబాద్‌లో ఇప్పటికే భోళా శంకర్ యాక్షన్ సీక్వెన్స్ షెడ్యూల్ పూర్తయిన విషయం తెలిసిందే.

# జోరుమీదున్న దర్శకుడు హరీష్ శంకర్

## మనల్ని ఎవడ్రా ఆపేది' అంటూ ట్వీట్


దర్శకుడు హరీశ్ శంకర్ మంచి జోరు మీదున్నారు. 'ఉస్తాద్ భగత్‌సింగ్' తదుపరి షెడ్యూల్‌కు వెళ్లడానికి ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్నారు.



గబ్బర్‌సింగ్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత పవన్‌కల్యాణ్‌తో ఆయన చేస్తున్న చిత్రమిది. ఈ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ కుదరడానికి 11 ఏళ్లు పట్టింది. ఇప్పుడు మరింత జోష్‌తో ఈ చిత్రానికి పనిచేస్తున్నారు హరీశ్ శంకర్. ఏప్రిల్ ప్రారంభంలో మొదలైన ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. అందులో హీరో, హీరోయిన్ శ్రీలీలపై లవ్, రొమాంటిక్ సన్నివేశాలు తీశారు. అక్కడితో ఆ షెడ్యూల్ పూర్తయింది. తదుపరి పవన్‌కల్యాణ్ 'ఓజి' సెట్‌లో అడుగుపెట్టారు. మంగళవారంతో ముంబై షెడ్యూల్ పూర్తి చేసిన పవన్‌కల్యాణ్ సముద్రఖని దర్శకత్వం వహిస్తున్న చిత్రం సెట్‌లో పాల్గొంటారని తెలిసింది అయితే తాజాగా 'ఉస్తాద్ భగత్‌సింగ్' నుంచి కొత్త అప్‌డేట్ వచ్చింది. హరీశ్ శంకర్ రెండో షెడ్యూల్ ప్రారంభించడానికి రెడీగా ఉన్నారు. 'మనల్ని ఎవడ్రా ఆపేది' అంటూ దూసుకెళ్లడానికి సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్‌లో ఓ పోస్ట్ చేశారు. రెండో షెడ్యూల్‌కు యాక్షన్ చెప్పడానికి ఎగ్జైటింగ్‌గా ఉన్నా' అంటూ మనల్ని ఎవడ్రా ఆపేది' అని ట్వీట్ చేశారు. ప్రస్తుతం హరీశ్ శంకర్ ట్వీట్ వైరల్ అవుతోంది. రెండో షెడ్యూల్ పక్కా యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తారని తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన 'గబ్బర్ సింగ్' చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్టైన సంగతి తెలిసిందే! 'గబ్బర్‌సింగ్' పాటలకు దీటుగా ఆయన బాణీలు ఇవ్వడానికి ఆయన కృషి చేస్తున్నారు. ఈ చిత్రంలో పవన్ పోలీస్ అధికారిగా కనిపిస్తారు.

# ఫన్ ట్రాక్‌లో మిస్ శెట్టి..మిస్టర్ నవీన్ పోలిశెట్టి

## టీజర్ బాగుందంటూ రామ్ చరణ్ కితాబు



మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ..టాలీవుడ్ యువ నటుడు నవీన్ పొలిశెట్టి అనుష్కా శెట్టి కాంబోలో వస్తున్న చిత్రం ఇది. ఇటీవలే విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. అనుష్క చాలా కాలం తర్వాత ఫన్ రైడ్‌తో సాగే సినిమా చేస్తున్నట్టు టీజర్‌తో తెలిసిపోతుంది. జాతిరత్నాలు సినిమాలో తన కామెడీ టైమింగ్‌తో ఎంటర్‌టైన్ చేసిన నవీన్ పొలిశెట్టి ఇందులో స్టాండప్ కమెడియన్‌గా నటిస్తున్నాడు. నవీన్ పొలిశెట్టి ఇంతకీ చీఫ్ చెఫ్‌గా పనిచేస్తున్న అనుష్కను ప్రేమలో పడేశాడా..? లేదా..? అన్నది సస్పెన్స్ లో పెడుతూ కట్ చేసిన టీజర్ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. తాజాగా ఈ టీజర్‌కు ఇంప్రెస్ అయిన రాంచరణ్ రివ్యూ ఇచ్చాడు. సినిమా టీజర్ చాలా బాగుంది. చాలా రీఫ్రెషింగ్‌గా ఉంది. టీం మెంబర్స్ కు గుడ్ లక్.. అని ట్వీట్ చేశారు. రాంచరణ్ ట్వీట్‌తో సినిమాపై బజ్ మరింత పెరిగిపోతుంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన నోనోనో లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. రాధన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్ నిర్మిస్తోంది. అనుష్క తల్లి పాత్రలో జయసుధ నటిస్తోంది. సోలో లైఫ్ లీడ్ చేసే నవీన్ పొలిశెట్టి, అనుష్కా శెట్టి ఒక్కటయ్యారా..? లేదా..? అనేది సినిమాలో చూపించబోతున్నట్టు టీజర్‌తో తెలిసిపోతుంది. ఈ ఇద్దరి మధ్య ఫన్ ట్రాక్ ఎలా ఉండబోతుందనేది ప్రస్తుతానికి కొంత సస్పెన్స్ లో పెట్టేశాడు డైరెక్టర్.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com